జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 98 విశాఖపట్నం గురువారం 15 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

## చైనా వ్యతిరేక ప్రణాళికలో మోదీ ప్లాప్..

# పుంజుకున్న భారత్-చైనా వ్యాపారం

న్యూఢిల్లీ: చైనా వ్యతిరేక ప్రణాళికా విధానంలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారు. చైనాపై ఆధారపడటాన్ని, ఆ దేశంతో వ్యాపారాన్ని తగ్గించేందుకు తెగ ప్రయత్నిస్తున్నామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి భారత్, చైనా మధ్య వాణిజ్యం మరింత పుంజుకుంది. ఈ ఏడాది మార్చి 2022 వరకు 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఈ ఏడాది మార్చి నుంచి అక్టోబర్ వరకు ఇరు దేశాల మధ్య 69.04 బిలియన్



డాలర్ల వ్యాపారం జరిగింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో చైనాతో భారత్ వాణిజ్య లోటు 51.50 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 73.31 బిలియన్ల డాలర్లుగా ఉంది.కాగా, భారత్, చైనా మధ్య ఘర్షణల నేపథ్యంలో ఆ దేశం అత్యంత చౌకగా దిగుమతి చేసే వస్తువులపై కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు ప్రధాని మోదీ సర్కార్ గొప్పలు పోయింది. అయితే వాస్తవానికి పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. చైనా దిగుమతులపై కేంద్రం ఎన్నో ఆంక్షలు విధించినప్పటికీ ఆ దేశం వీటిని అధిగమించింది. 12 నెలల్లో భారత్, చైనా మధ్య వాణిజ్యం 34 శాతం మేర పెరిగింది. మొత్తం వ్యాపారం 115.83 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గత వారం పార్లమెంట్‌కు విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## ఏపీ, తెలంగాణ ఆస్తుల విభజనపై సుప్రీంకోర్టులో ఏపీ సర్కార్ పిటిషన్..



ఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆస్తుల విభజనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఏపీ విభజన చట్టంలోని షెడ్యూల్ తొమ్మిది, పది సంస్థల విభజనలో ఆలస్యంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ షెడ్యూల్లో ఉన్న సంస్థల విలువ దాదాపు 1,42,601 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపింది. విభజన అంశంలో తెలంగాణ స్పందించకపోవడం.. ఏపీ ప్రజల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుందని వ్యాఖ్యానించింది. ఈ సంస్థలు దాదాపు 91% తెలంగాణలోనే ఉన్నాయని గుర్తు చేసింది. ఇందులో పనిచేస్తున్న దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొంది. ఈ సంస్థల విభజన ఆలస్యం కావడం వల్ల ఏపీ నష్టపోతోందని తెలిపింది.

## నిబంధనల ప్రకారమే పరిశ్రమలకు అనుమతి.. సజ్జల



అమరావతి:నిబంధనల ప్రకారమే ప్రభుత్వం పరిశ్రమలకు అనుమతి ఇస్తోందని ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రావడాన్ని విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని వాళ్లే అంటారు.. పరిశ్రమలు వస్తే అవి పరిశ్రమలే కాదని అంటారన్నారు. ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయనే బాధ విపక్షాల్లో ఎక్కువగా ఉందన్నారు.



## అటవీశాఖ పరిశోధన కేంద్రాలను బలోపేతం చేస్తాం..పెద్దిరెడ్డి

అమరావతి:అటవీశాఖ పరిశోధన కేంద్రాలను బలోపేతం చేస్తామని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అటవీశాఖపై మంత్రి పెద్దిరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కపిల తీర్థం నుంచి జూపార్కు వరకు మెమో ట్రైన్ ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా రైతులకు మేలుజాతి మొక్కలను అందజేస్తామన్నారు.

# ఇకపై చర్చలు లేవు.. సమరమే..

విజయవాడ: ఏపీ ఉద్యోగుల్లో సహనం నశించింది. సర్కార్‌తో తాడో పేడో తేల్చుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇకపై చర్చలు లేవు.. సమరమే.. అని తేల్చి చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత పోరుకు సన్నద్ధమవుతున్నారు. మంత్రులు చర్చించారు.. సీఎం జగన్ ) మాటిచ్చారు. కాస్త సమయం ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. కానీ ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 9 నెలలపాటు ప్రభుత్వ ఉద్యోగులు వేచి చూశారు. అయినా సీఎం హామీలపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. చివరికి సమయానికి జీతాలు కూడా పడని పరిస్థితి.మరోవైపు ఉద్యోగులు నోరెత్తకుండా నిబంధన



లు.. వీటన్నింటిపై ఉద్యోగులు రగిలిపోతున్నారు. ఉద్యమానికి సంఘం నేతలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. తాడోపేడో తేల్చుకోవాల్సిందేనని అల్టిమేటం ఇస్తున్నారు. ఎన్నికల్లో ఉద్యోగులకు జగన్ ఎన్నో హామీలు ఇచ్చారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. బకాయిలు, అలవెన్స్, జీతాలు.. పోలీస్ శాఖలో వీక్లీ ఆఫ్‌లు, కొత్త ఉద్యోగాలు ఇలా అన్నీ వరుసపెట్టి హామీలు ఇచ్చారు. జగన్ మాటలు నమ్మిన ఉద్యోగులు కూడా తమ వంతు సహకారాన్ని అందించి అధికారంలో కూర్చోబెట్టారు. తమ ప్రభుత్వం వచ్చిందన్న ఆనందం.. ఉద్యోగులకు కొంతకాలం కూడా నిలవలేదు. హామీలన్నీ నీటిమూటల య్యాయి. సీపీఎస్‌పై బహిరంగంగానే మడమతిప్పేశారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న మూలనిధి నుంచి కూడా జగన్ ప్రభుత్వం డబ్బులు డ్రా చేసుకుంది. ఇదిగో.. అదిగో ఇస్తామని నమ్మిస్తూ వస్తోంది. చర్చల పేరుతో ప్రభుత్వం అవమానించినా ఉద్యోగనేతలు భరించారు. జగన్ స్వయంగా హామి ఇవ్వడంతో మరోసారి నమ్మారు. కానీ 9 నెలలు అవుతున్నా అతీగతీ లేకపోవడంతో ఉద్యోగులు విసిగిపోయారు. కనీసం సమయానికి జీతాలు రాకపోవడంతో రగిలిపోతున్నారు.

## త్వరలోనే పరిపాలన రాజధానిగా వైజాగ్ : మంత్రి రోజా



అమరావతి: త్వరలోనే పరిపాలన రాజధానిగా వైజాగ్ కాబోతోందని మంత్రి ఆర్కే రోజా అన్నారు. వెనుకబడిన జిల్లాల కోసమే సీఎం మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. శాసనసభలో, శాసనమండలిలో తమకు బలం ఉందన్నారు. "వికేంద్రీకరణ బిల్లును త్వరలోనే పెడతాం.. ఎప్పుడు పెడతామో మీరే చూస్తారు కదా?" అని అన్నారు. అయితే ప్రతిపక్షాలు కోర్టులో కేసులు వేసి అవుతున్నారని అన్నారు. జగన్ ఎలా అయినా గద్దె దించాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయన్నారు. చంద్రబాబు, పవన్‌ను ప్రజలు నమ్మరని.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 175కి 175 స్థానాలు వస్తాయని మంత్రి రోజా ధీమా వ్యక్తం చేశారు.

# ఈ 'సన్' రైజింగ్ చాలా స్పెషల్ గురూ..!

## దక్షణాది రాజకీయాల్లో ఆ నేతల తనయుల మార్క్..

'మా అబ్బాయిని మంత్రిని చేద్దామనుకుంటున్నా.. దయచేసి అనుమతించండి' అంటూ సీఎం స్టాలిన్ పెట్టుకున్న దరఖాస్తును ఓకే చేసింది చెన్నయ్ రాజ్‌భవన్. ప్రమాణ స్వీకారం.. పట్టాభిషేకానికి ముహూర్తం ఉదయం 9 గంటలు.. దీపిరి తమిళనాడు రాజ్‌భవన్ దర్బార్ హాల్ వేదిక కానుంది. బంధుప్రీతిని.. వారసత్వాన్ని ఎగదోస్తున్నారు.. ఇదేమైనా రాజరికం అనుకున్నారా అంటూ అపోజిషన్ పార్టీలు రంకెలేస్తుంటే.. రూలింగ్ డీఎంకే క్యాడర్ మాత్రం నవ శకానికి వెల్‌కమ్ చెబుతోంది. మొత్తానికి సన్ రైజింగ్ ఇన్ డీఎంకే.. అనేది హాట్‌టాపిక్ ఇన్ తమిళనాడు. అలాగని ఉదయానిధి స్టాలిన్‌కి పాలిటిక్స్ కొత్తేమీ కాదు. సినిమాల్లో హీరోగా చేస్తూనే రీసెంట్ ఎలక్షన్స్‌లో చురుగ్గా క్యాంపెయిన్ చేసి.. ప్రిన్స్ ఆఫ్ డీఎంకే అనిపించుకున్నారు. నెక్స్ట్ జెనరేషన్ పొలిటీషియన్‌గా ఆల్రెడీ ఎస్టాబ్లిష్ అయ్యారు. ఇప్పుడు నాన్న క్యాబినెట్‌లో కుర్చీ వేసుకుని కూర్చోబోతున్నారు. ఇంతకీ స్టాలిన్



మంత్రాంగంలో ఉదయానిధికి దక్కబోయే పోర్ట్‌ఫోలియో ఏంటి? ఏ శాఖ అయితే చిన్నరాజా వారికి సూపర్‌గా సూటవ్వుద్ది?

కొడుకు ఉదయానిధికివ్వాల్సిన మంత్రిత్వ శాఖ మీద నాన్న స్టాలిన్ ఏం ఆలోచించారు.. ఆయన మనసులో ఏముంది అనేది ఇప్పటికైతే ఒక మెగా సస్పెన్స్. ఉదయానిధి ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే. చెపాక్ నియోజకవర్గంలో గెలిచి అసెంబ్లీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే.. అధ్యక్షా అంటూ ఉపన్యాసాలు కూడా దంచిపారేశారు. మంత్రిగా ఏ శాఖనిచ్చినా చెలాయించుకొస్తారనే కాన్ఫిడెన్స్ కూడా బిల్డ్ ఐపోయింది. ఐతేగియితే ఐటీ మంత్రే అవుతారనేది డీఎంకే వర్గాలు చేస్తున్న ఒకానొక గెస్ వర్క్.

**దక్షిణాదిలో..**

ఇదే గనుక జరిగితే సౌత్ ఇండియాలో ఉదయానిధికి ఒక బిగ్ ఛాలెంజ్ వెయిటింగ్‌లో ఉంది. ఇద్దరు యంగ్ టర్క్‌తో పోటీకి సిద్ధం కాక తప్పదు స్టాలిన్ తనయుడికి. ఎందుకంటే.. తండ్రులు అధికారంలో ఉండగానే రాజకీయ వారసత్వం తీసుకున్న యువనేతలుగా నారా లోకేష్, కల్వకుంట్ల తారక్.. ఇద్దరూ ఇప్పటికే దక్షిణాది రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు ఉదయానిధీ అంతే. నాన్న చెప్పుల్లో కాళ్లు పెట్టి.. క్యాబినెట్‌లో ప్లేస్‌మెంట్ తీసుకున్నారు.

మంత్రి కేటీఆర్.. నారా లోకేష్.. ఇక్కడే మరో గమ్మత్తయిన పోలి కుంది. 2014-19 చంద్రబాబు గవర్నమెంట్‌లో ఐటీ మంత్రిగా చేశారు తనయుడు నారా లోకేష్. ఐటీ కంపెనీల్ని ఏపీకి రప్పించడానికి దేశదేశాలు పర్యటించారు. తన హయాంలో ఏపీలో ఏకంగా ఎనిమిది ఐ.టి కంపెనీలకు రిబ్బన్ కటింగ్ చేశారు లోకేష్. ఇక తెలంగాణాలో బీఆర్ఎస్ యువరాజు కేటీఆర్ ఐటీ శకమైతే ఇప్పటికీ కంటిన్యూ ఔతూనే ఉంది. హైదరాబాద్‌లో ఐటీ హబ్ నిర్మాణంతో మొదలుపెడితే.. ఐటీ మంత్రిగా కేటీఆర్ జర్నీ అండర్‌లైన్ చేసుకోదగ్గదే. హైటెక్ నగరం హైదరాబాద్‌ని ఐటీ రంగంలో మేటిగా తీర్చి దిద్దుతున్నారు. వీటన్నిటికీ మించి.. ఐటీ మినిస్టర్‌గా గ్లోబల్ ఎకనమిక్ సమిట్‌ని హోస్ట్ చేసి.. స్కిల్ మాంగే మోర్ అనిపించుకున్నారు. ఇవాంకా ట్రంప్‌తో కేటీఆర్ మాటామంతీ అప్పట్లో ఒక సెన్సేషన్.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని

(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

## వై.ఎస్.ఆర్ కంటి వెలుగులో 500 మందికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ



గోకవరం ప్రజా పలన ప్రతినిధి డిసెంబర్ 14:గోకవరం మండలం గోకవరం నందు గ్రామపంచాయతీ కార్యాలయంలో వై. యస్.ఆర్ కంటి వెలుగులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారికి 500 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయబడినవి.ఈ కార్యక్రమములో భాగంగా గోకవరం నందు గల లబ్ధిదారులకు ఎమ్.పి.పి సుంకర శ్రీవల్లివీరబాబు,వైస్ ప్రెసిడెంట్ అల్లడ రాంబాబు,మరియు వై.యెస్.ఆర్.పార్టీ నాయకులు నరాలశెట్టి నర్సయ్య, ఎమ్.పి.టి.సి తోలేటి రమ్యశ్రీ ప్రసాద్ చేతులు మీదుగా పంపిణీ చేయబడినవి.ఈ సందర్భంగా ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకట్రావు మాట్లాడుతూ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతీ సోమ,మంగళ వారాలలో కంటి పరీక్షలు నిర్వహించ బడునని,వివిధ కంటి సమస్యలు ఉన్నవారు ఈ సేవలను ఉపయోగించు కోవాలని తెలిపారు.ఈ రోజు జరిగిన ఈ కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ ఈ.ఓ.టంకాల శ్రీనివాస్, సి.హెచ్.ఓ.మేరికృప, ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు,హెచ్.ఈ. శైలజ,హెల్త్ సూపర్ వైజర్ అశోక్,హెల్త్ అసిస్టెంట్లు పవన్,రమణ,ఏ.ఎన్.ఎమ్ లు నాగలక్ష్మి,సూర్యకాంతం ఆశాలు పాల్గొన్నారు.

## కుటుంబ ఐక్య క్రిస్మస్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 14 :స్థానిక ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పెద్దిపాలెం, హార్వెస్ట్ మిషన్ మీటింగ్ హాల్ నందు మండల కుటుంబ ఐక్య క్రిస్మస్ను జరుపుకున్నారు. మండల క్రైస్తవ పాస్టర్ల , కుటుంబాలతో ఈ వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాక్యోపదేశకులుగా, రెవ. జెస్సీ రత్న కుమార్. విచ్చేసి క్రీస్తు సందేశాన్ని అందించారు. వారు మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ, వాత్సల్యత, ప్రతి మానవుడి లో హృదయములో ఉండాలని, క్షమాగుణం కలిగిన వారు, క్రీస్తుకు దగ్గర వారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కలం ఫౌండేషన్ అధ్యక్షులు మమ్ములు తిరుపతిరావు, న్యాయవాది కెపి దేశాయ్, మాజీ మండల మైనారిటీ కోఆప్షన్ సభ్యుడు జంగం జోషి అతిథులుగా పాల్గొన్నారు. క్రీస్తు ప్రేమ పూర్ణుడు కనుక ఆయనలా మనం ప్రేమ కలిగి ప్రతి ఒక్కరికి సహాయం చేసే సేవా గుణము కలిగి ఉండాలని అతిధులు వక్కనించారు.ఫెలోషిప్ అధ్యక్షులు, ఎం.అబ్రహం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిడబ్ల్యూసి అధ్యక్ష కార్యదర్శులు రెవ.పద్మ కుమార్, ఎస్ వి పి డి ప్రభాకర్, స్థానిక ఫెలోషిప్ పాస్టర్లు ప్రభుదాస్, ప్రశాంత్ కుమార్, హనుక్,దేవిడ్ రాజు, పుష్ప, జై కుమార్ తదితరులు పాల్గొన్నారు మినీ గ్లోరీ.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన



నూజివీడు డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి:నూజివీడు మండలంలోని వెంకటాయపాలెం, హనుమంతులగూడెం, యనమండల, బత్తులవారి గూడెం గ్రామాలలోని మామిడి తోటలలో రైతులతో కలిసి ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు జె శాంతి సందర్శించారు. మామిడి పూతరని తోటల్లో లీటరు నీటికి 10గ్రా. పొటాషియం నైట్రేట్, బోరాను రెండు గ్రాములు, జింగు రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. పురుగు ఆశించిన తోటల్లో లీటర్ నీటికి 0.5 మి.లీ ఇమిడా క్లోప్రిడ్ పిచికారి చేయాలని సంచాలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిని ఆర్ హేమ, టిడిపి మండల అధ్యక్షులు ముసునూరు రాజా, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణునిపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్ 14గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామములో ఫ్యామిలీ ఫీజీషియన్ కార్యక్రమము జరుపబడినది.ఈ కార్యక్రమం డా.నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది.ఈ రోజు కార్యక్రమంలో 46మంది రోగులను పరిశీలించి వారిలో 25మందికి రక్త పరీక్షలు నిర్వహించి 46 మందికి మందులు ఇచ్చినట్లు తెలిపారు.ఈరోజు జరిగిన కార్యక్రమంలో వై. యెస్.ఆర్ కంటివెలుగు కార్యక్రమంలో ఎంపిక అయిన లబ్ధిదారులకు అనగా 60 సంవత్సరాల వయసు పైబడినవారికి ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ చేయడమైనది.ఈ రోజు 15మందికి కళ్ళజోళ్లు డా.నవీన్ మరియు హెచ్. వి.లక్ష్మి కాంతము చేతిమీదుగా పంపిణీ చేశారు.ఈ రోజు కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.సుధ, డి.ఈ.ఓ ప్రమీల,హెల్త్ అసిస్టెంట్లు పవన్,మరియు వేదకుమారి, రాయుడు,ఆశాలు కనకరత్నం,అరుణలు పాల్గొన్నారు.

## రామన్న రాజ్యం కోసం చంద్రన్నకు అండగా ఉందాం..



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) కేశానుపల్లి గ్రామ పరిదిలో గల ఎస్టి కాలనీలో మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని కాలనీ ప్రజలు దర్భర జీవనం గడుపుతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తెలిపారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు నరసరావుపేట నియోజకవర్గంలో కేశానుపల్లి, పెదతురకపాలెం,మాగం పుల్లారావు కాలని గ్రామాల్లో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాగం పుల్లారావు కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను డా.చదలవాడ అరవింద బాబు నేరుగా అడిగి తెలుసుకున్నారు.కాలనీలో ప్రజలు దుర్భర జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని కాలనీలో వర్షపు నీరు ప్రవహించేందుకు కనీసం మురుగు కాల్వలు లేక పోవడంతో మురుగునీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో పేద ప్రజలను పట్టి పీడిస్తుందని గ్రామాలలో మాత్రం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలేదన్నారు.కాలనీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలను కాలనీ ప్రజలతో కలసి సోమవారం కలెక్టరు కలసి సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు.అనంతరం కేశానపల్లి, పెదతురకపాలెం గ్రామాల్లో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి" కార్యక్రమంలో డా.చదలవాడ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో పేద ప్రజలను పట్టి పీడిస్తుందని తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు,మన బిడ్డల భవిష్యత్తు కోసం మనమంతా రామన్న రాజ్యం కోసం చంద్రన్నకు అండగా ఉండాలని డా. చదలవాడ అరవిందబాబు పిలుపినిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నరసాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..



నరసాపురం, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, చేతకాని పరిపాలనలను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం నరసాపురం మండలం మల్లవరం లంక గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం యొక్క చేతకాని పరిపాలన తీరును ప్రజలకు వివరించారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని దోపిడీలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలలో రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అందే రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి సంధి నరసింహారావు, లక్ష్మీణేశ్వరం ఎంపిటిసి శీలం హరికృష్ణ, పార్టీ నాయకులు రావి రామదాసు, తంగెళ్ళ నాగేశ్వరరావు, యాంద్ర పెద్దిరాజు, నేతల ఏసురత్నం, గుబ్బల శ్రీనివాస్, కౌరు యేసురాజు, కౌరు చంటి, యాంద్ర బాలకృష్ణ, పెచ్చెట్టి ఏసు, దిడ్ల రవీంద్ర, కడలి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## 54 లక్షలతో ముసురుమిల్లి కెనాల్ పై వంతెన నిర్మాణం



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 14:తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని కృష్ణుని పాలెం గ్రామపంచాయతీ పరిధిలో వెంకటాపురం గ్రామ సమీపంలో ముసలిమిల్లి కెనాల్ పై వంతెన నిర్మించుటకు గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు ఆధ్వర్యంలో గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు చొరవతో ముసురుమిల్లి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవితేజ,ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు,గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు,ఎంపీడీవో కే వి ఎస్ ఎస్ఎస్ మూర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిలక్ష్మి జోగేశ్వరరావు మాట్లాడుతూ ముసురుమిల్లి కెనాల్ వంతెనకు జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు సిఎస్ఆర్ నిధులు నుండి సుమారు 54 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో ఈ కెనాల్ వంతునకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తో శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఈ కెనాల్ వంతెన వేయడం వలన 800 ఎకరాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ వంతెన సమీపంలో కృష్ణుని పాలెం,వెంకటాపురం, కొత్తూరు, రామన్నపాలెం గ్రామ రైతులు ఉన్నారని, కెనాల్ అవతల వైపుగా జీడీమామిడి తోటలు, మామిడి, పామయిల్ తోటలు ఉన్నాయిఅని, పండిన పంటలను వంతెన కట్టడం వల్ల వంతెన మీదుగా తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 6 కిలోమీటర్ల దూరం నుండి తిరిగి వెళ్ళవలసి వచ్చేదని, ఈ కేనాల్ పై వంతెన కట్టడం వల్ల రైతులు ఒక కిలోమీటర్ దూరం వెళ్తే సరిపోతుంది అని తెలిపారు.రైతులు పండిన పంటలను వంతెన పైనుండి రైతులు ఇబ్బంది లేకుండా తీసుకురావడానికి వీలు ఉంటుందని తెలిపారు.ఈ వంతెన నిర్మించుట వలన ఎనిమిది వందల ఎకరాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ వంతెనను 2023 మార్చి నెలకారికి పూర్తి చేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం విజ్ఞాన సదస్సు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. కె. ప్రత్యూష కుమారి గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.పుట్టబోయే శిశువు లింగ నిర్ధారణ కోసం పలువురు స్కానింగ్ సెంటర్లను సంప్రదిస్తున్నారు. ఇది నేరం. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ కోసం పరీక్షలు చేయరాదు. గర్భిణుల, పుట్టబోయే శిశువుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు మాత్రమే స్కానింగ్ చేయించుకోవాలని న్యాయమూర్తి ప్రత్యూష కుమారి అన్నారు. తల్లి అనుమతి లేకుండా స్కానింగ్ చేయకూడదని, స్కానింగ్ పరికరాలను ఆమోదం పొందిన వైద్యులకు మాత్రమే అమ్మాలని, ఈ విషయాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలను అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తే చట్ట పరంగా కఠినగా శిక్షలు తప్పవని హెచ్చరించారు. లింగ నిష్పత్తి సమతుల్యంగా ఉండేల చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, అందుకోసం ఇలాంటి చట్టాలు చాలా అవసరమని ఐ.సీ.డీ.ఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి. కె. విజయ కుమారి అన్నారు. బాల్య వివాహాల వల్ల తల్లి శిశువులకు కలిగే ఆరోగ్య సమస్యలు, నిర్జీవ శిశు జననాలు ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలిపారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రతి స్కానింగ్ సెంటర్ నమోదు చేయబడటం తప్పనిసరి అని, డాక్టరు, రేడియోలజిస్ట్ పేర్లు కూడా నమోదు చేయాలని, ఆ పరిసరాల్లో లింగ నిర్ధారణకు సంబంధించిన ఎటువంటి పోస్టర్లు ఉండరాదని, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన కల్పించే పోస్టర్లను ప్రతీ స్కానింగ్ సెంటర్ ప్రవేశ ద్వారం వద్ద ఉండాలని డీ.ఎం.హెచ్.ఓ డా. లూసి కార్డిలీయా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్యానెల్ లాయర్ శ్రీ. డి.వేంకటేశ్వర రావు, చైల్డ్ లైన్ కో- ఆర్డినేటర్ శ్రీ. బి. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తుఫాను వలన నష్టపోయిన పంట రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: చదలవాడ అరవిందబాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి. )తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకోవాలని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ అరవింద బాబు అన్నారు .బుధవారంతీవ్ర వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాచదలవాడ అరవింద బాబు.నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించిన డా??చదలవాడ.ఎడ్వర్డ్ పేట,వి.రెడ్డిపాలెం గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు .తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతు కోలుకునే ఉదారంగా నష్టపరిహారం అందించాలని డాచదలవాడ కోరారు.వైసీపీ హయాంలో అధికారుల నిర్లక్ష్యంతో రైతుల పంట పొలాలు నీటి మునిగాయన్నారు. అధికారులు,పాలకులు క్షేత్రస్థాయిలో పంటలు పరిశీలిస్తే... అన్నదాతల ఆవేదన తెలుస్తుందని హితవు పలికారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగం పట్ల శాపంగా మారిన ప్రభుత్వ పాలన.ఇదేం కర్మ రాష్ట్రానికి: బండారు



ఆత్రేయపురం డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి.:రైతాంగం పట్ల శాపంగా మారిన ప్రభుత్వ పాలన అని ఈ పాలనను అంతంమొందించాలని కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో బుదవారం జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ... నీటి పారుదల కాలువలలో పూడిక తీయక పోవడంతో వరి నాట్లు,వరి నారు మల్లు మునిగిపోయి రైతాంగం నష్ట పోతోంది. అకాల వర్షాలు కారణంగా అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లు మరింత దెబ్బతిన్నాయి.దెబ్బ తిన్న రోడ్లకు మరమత్తులు చేయరు.. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడతారు. నీటి పారుదల శాఖ ఎప్పటి కప్పుడు పారుదల కాలువలలో పూడిక తీయించి ఉంటే ఈరోజు రైతులకు ఇంత నష్టం జరిగుండేది కాదు. ఈరోజు జిల్లాలో వరి రైతులకు జరిగిన నష్టానికి పూర్తిగా నీటి పారుదల శాఖ బాధ్యత వహించాలి. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కూడా ఒక వైపు సాగు ఖర్చులు పెరిగి,మరో వైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక నష్ట పోతున్న రైతాంగానికి, గోరు చుట్టు పై రోకలి పాటు వలె ఈ వర్షాలు మరింత నష్ట చేకూర్చింది. నిబంధనలు పక్కన పెట్టీ ఈ తుపాను కారణంగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని బండారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొడ్డపనేని శ్రీధర్, కారుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, దొడ్డపనేని త్రినాథ్, మెర్ల నాగేశ్వరరావు, అల్లు వెంకటరమణ, తోట రజని, బందెల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19వతేదిలోపు ఆశావర్కర్లపోస్ట్ లకు ధరఖాస్తు చేసుకోండి: మెడికల్ ఆఫీసర్ డా. సతీష్



దుర్గి ప్రజాపాలన ప్రతినిధి. ఆశావర్కర్ల పోస్ట్ లకు ఈనెల 19వతేదిలోపు ధరఖాస్తు చేసుకోవాల ని. దుర్గి పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు పిహెచ్ సి పరిధిలోఅడి గొప్పుల 1. ఓబులేశు నిపల్లె గ్రామాల్లో రెండు ఖాళీలు వున్నయన్నా రు జిల్లా వ్యాప్తంగా 84ఆశావర్కర్లు పోస్ట్ లు వుండగా అందులో పట్టణ పరిధిలో 16, గ్రామీణ ప్రాంతాల్లో 68 పోస్ట్ లను భర్తీ చేయ డానికి ప్రభుత్వం సిద్ధ మైందన్నారు.విలేజి కమిటీ సభ్యుల ఆమో దంతో ఖాళీలను పూర్తి చేయడానికి ప్రభుత్వం నోటీస్ విడుదల చే సిందన్నారు.అర్హతలు గ్రామ నివాసి అయి వుండాలి వివాహితు రాలై ఏకులస్తులైన అర్హులే.8వతరగతి మరియు ఆపైనచదు వులుచదివి వుండా లి.వయస్సు 25సం. రాలనుండి45సం.రాలవయస్సు వరకు వుండ వచ్చుఅన్నారు.కుల.ఆదాయ, నివాస ,రేషన్ కార్డ్ ,ఆధార్ జిరాక్స్ కాఫీలను ధరఖాస్తు ఫారంకు జతపర్చి దుర్గి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్. డా.సతీష్ కు అందజేయాలన్నారు. 20వతేదిన మెరిట్ లిస్ట్ ను ఎరిఫై చేసి 21వతేదిన నోటీస్ బోర్డు లో సెలెక్ట్ లిస్టు ప్రకటిస్తామన్నారు. ఈసదవకాశాన్ని అర్హు లందరూ సద్విని యో గం చేసుకోవాలన్నారు.

## ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి



రాజమహేంద్రవరం:రూరల్ ప్రజాపాలన ప్రతినిధి:డిసెంబర్ నెల మొదటి వారంలో భోపాల్ లో జరిగిన ఉమాంగ్ వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీల్ చైర్ క్రికెట్ జట్టు ఫైనల్స్ వరుకు చేరుకుని రన్నర్ అప్ జట్టుగా గెలిచారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సీరీస్ ట్రోఫీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీల్ చైర్ క్రికెట్ జట్టు గెల్చుకుంది. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ కో ఆర్డనేటర్ చందన నాగేశ్వర్ రన్నర్ఆప్ గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీల్ చైర్ క్రికెట్ జట్టు సభ్యులను అభినందించారు. ఇదే ఆత్మవిశ్వాసంతో మరింత ముందుకు సాగాలని నా సహకారం ఎప్పుడు మీకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీల్ చైర్ క్రికెట్ టీమ్ ప్రెసిడెంట్ ఏ.మల్లేశ్వరరావు, కెప్టెన్ ఎం.ప్రవీణ్ కుమార్, వైస్ కెప్టెన్ కె. తాతాజీ, హితకరణి సమాజ్ డైరక్టర్ సరిత రాణి, పెన్నడ లక్ష్మీ, దేవి, పట్టపగలు లక్ష్మీ, సఫారీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే కాంపిటీషన్‌లో 18 స్వర్ణ పతకాలు, 28 కాంస్య పతకాలు సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థులు



ముమ్మిడివరం డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి:అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో ఈ నెల 11 తేదీన ఆదివారం జరిగిన స్టేట్ లెవెల్ కరాటే కాంపిటీషన్ లో ముమ్మిడివరం భాష్యం విద్యార్థులు 18 స్వర్ణ పతకలు , 28 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఈ రోజు బుధవారం ముమ్మిడివరం భాష్యంప్రైవేటు స్కూల్ నందు విద్యా సంస్థ యాజమాన్యం విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సూరిబాబు , స్కూల్ హెచ్. ఎమ్ రాజేశ్వరి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వీయ రక్షణ ప్రస్తుతం బాల బాలికలకు అవసరమని తెలియజేశారు. స్కూల్ కరాటే మాస్టర్ జి. రారాజు మాట్లాడుతూ...భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ జెడ్ ఈవో జె.శ్రీనివాస్, సీనియర్ మాస్టర్స్ పి వీ ఎస్ ఎన్ వర్మ (చంటి రాజు) సిహెచ్ పనసయ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు గూర్చి పార్లమెంట్లో ప్రస్తావించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి




ప్రజాపాలన న్యూస్ కాళహస్తి ప్రతినిధి: తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్‌కు దక్షిణం వైపున ఉన్న యాక్సెస్ రోడ్డు ఇరుకైనది కావడంతో ప్రజలు వెస్ట్ రైల్వే స్టేషన్, ఎల్బీ నగర్, ఎస్వీ నగర్, మునిరెడ్డి నగర్, గాయత్రి నగర్ సమీపంలో నివసిస్తున్నవారు మరియు రైల్వే క్వార్టర్స్‌లో నివసిస్తున్న రైల్వే ఉద్యోగులు ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో తారకరామ స్టేడియం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల, ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ వెటర్నరీ కళాశాల, ఎస్వీ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మౌలిక సదుపాయాలతో కూడిన రహదారి అభివృద్ధి కోసం పశ్చిమ రైల్వే స్టేషన్‌కు ఉత్తరం వైపు రోడ్డు నిర్మాణం చేయాలనీ లిగతంలో పలుమార్లు రైల్వే అధికారులతో చర్చించిన ఎంపీ గురుమూర్తి నేడు ఈ సమస్యపై పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తగా అందుకు కేంద్ర రైల్వే శాఖా మాత్యులు అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ తన కార్యాలయంలో తనని కలిసి సమస్య గూర్చి వివరించాలని ఎంపీని కోరారు, రైల్వే అధికారులనుండి పూర్తి సమాచారం తెలుసుకొని ఈ సమస్యని పరిష్కరిస్తామని ఆయన సమాధానమిచ్చారు.

## వైయస్ జగన్ తూర్పు ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి ఈ నెల 21 వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ న గరంలోని ఎస్.ఎం.సి గ్రౌండ్స్ లో దేవినేని నెహ్రూ ట్రస్ట్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దేవినేని అవినాష్ ఏర్పాటుచేసిన వైయస్ జగన్ విజయవాడ ఈస్ట్ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను మంత్రి జోగి రమేష్ తో కలిసి శాసనమండ లి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రా రంభించి , క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో విజయవాడ మేయర్ రాయన భాగ్య లక్ష్మి ,నగర పార్టీ అధ్యక్షులు బొప్పన భవ కుమార్ ,క డియాల బుచ్చిబాబు , స్థానిక కార్పొరేటర్లు , వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రవాస్ యోజన పథకం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 14 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో 11-12-2022,నుండి13-12-2022 మూడు రోజులు ఆనందపురం మండల ఇన్చార్జిగా ఉప్పాడ అప్పారావు,బిజేపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ హాజరై,ప్రసంగించారు. బిజేపి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది అని,ముద్ర రుణాలు బిజేపి కార్యకర్తలకు,ఎస్సీ రుణాలు,అందరికీ మంజూరు చేయించడం జరిగిందని,6000 ఈ- శ్రమ్ కార్డు లు చేయించడం జరిగిందని,బిజేపి కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల బిజేపి మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,ఆధ్వర్యం లో,బంటుపల్లె వారి కళ్ళాలు బిజేపి మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు అలమండ లక్ష్మి ,నివాసం వద్ద సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రవాస్ యోజన లో భాగంగా బూత్ స్థాయి కార్యకర్తలు న్నీ తయారు చేసి,బూత్ స్థాయి కమిటీ లు వేయడం జరిగింది.మండల ప్రధాన కార్యదర్శి,గండ్రెడ్డి వెంకటరావు, పిల్లా చిన్నా రావు,బోర శ్రీను,యువ మోర్చ,మహిళా మోర్చా,ఎస్సీ మోర్చా, ఓబీసీ మొర్చా అధ్యక్షులు తో మండల%శీ% లో వెల్లంకి,వేముల వలస, పెద్ది పాలెం, సొంట్యం,నగర పాలెం,బంటు పల్లి వారి కళ్ళా లు, పర్యటించారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రాలు ఇంఛార్జి లను కలసి వారితో ప్రతి గ్రామం లో బిజేపి పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు సంస్థాగతంగా ఎలా పనిచేయాలి మోర్చా అధ్యక్షులు పని విధి విధానాలు పార్టీ బలోపేతనకై శ్రమించి కష్టపడి పని చేయలి అని తెలియ పరచడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఇళ్లపై బిజేపి పార్టీ జేం డా లను కట్టించడం జరిగింది.

## మైన్స్ డెవలప్మెంట్ నిధులతో అభివృద్ధి పనులు



భీమవరం, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మైన్స్ డెవలప్మెంట్ ఫండ్స్ (ఏండిఎఫ్) నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని శాసనసభ్యులు గ్రంధిశ్రీనివాస్ పంచాయతి రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఎండిఎఫ్ నిధులపై సమీక్ష సమావేశం జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా ఈ నిధులతో వీరవాసరం గ్రామంలోని పెదపేట ప్రజల కోరికమేరకు డ్రైన్లు, రోడ్ల నిర్మాణానికి సంబంధించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భీమవరం మండలం కొత్త పూసలమర్రు గ్రామంలో పలు రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు, భీమవరం పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధిని చేస్తున్నామని అన్నారు. ప్రజల కోరికమేరకు అభివృద్ధి జరుగుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. కరోనా కారణంగా ఆసమయంలో మంజూరైన ఎన్ఆర్జిఎస్ నిధులను పూర్తిగా వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని దాదాపుగా రెండు సంవత్సరాలకు పైగా కరోనా ప్రభావం పడిందని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఈ స్వామి నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉద యభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిది:మండలపరిధిలో చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నందు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (2023-2024) శిక్షణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ ని యోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయ భాను ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని గౌరవరం,పోచంపల్లి గండ్రాయి, జయంతిపురం మరియు ధర్మవరపు తండా గ్రామాల సర్పంచులు మరియు సచివాలయ సిబ్బందితో ఆ యా గ్రామాల అభివృద్ధి పనులు పై చర్చించడం జరి గిందని తెలిపారు,ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధి,ప్రాదే శిక లక్ష్యాలు,ప్రభుత్వ పనితీరు పంచాయతీరాజ్ వ్య వస్థలో ప్రణాళికల రూపకల్పన పై పూర్తి శిక్షణ సమా చారం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి ఈ శిక్షణా తరగతులను నిర్వహించాల ని తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మ న్ ముత్తినేని విజయ శేఖర్,జయంతి పురం గ్రామ స ర్పంచ్ లాహెూరి నరసింహారావు,మండల సమైక్య అ ధ్యక్షురాలు శ్యామల,వివిధ శాఖల అధికారులు సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 మందిపై కేసు నమోదు చేశాం: సిఐ నాగేంద్ర కుమార్






వీరులపాడు డిసెం బర్ 14 ప్రజాపాలన ప్రతినిధి వీరు లుపాడు మండల కేంద్రాన్ని జుజ్జురుగా క్యాబినెట్ సమా వేశంలో మారుస్తూ తీసుకున్న నిర్ణయా నికి వ్య తిరేకంగా వీరులపాడు గ్రామ ప్రజలు ఆగ్రహ జ్వాల లకు గురై ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కటౌట్లను చించి నిరసన వ్యక్తం చేసి చేశారు ఈ ఘటనపై స్పందించిన సీఐ నా గేంద్ర కుమార్ ఈ ఘటనలో పాల్గొన్న 15 మందిని పై కేసు నమోదు చేశామని ఒక ప్రకటనలో ఆయన తెలి పారు

## చిన్న తరహా పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల డిసెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: మం డల పరిధిలోని పరిటాల గ్రామంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి నూతనం గా ఏర్పాటు చేసుకున్న చిన్న తరహా పరిశ్రమను శాస నసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు బుధ వారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉ పాధి ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ,ముఖ్యమంత్రి వైఎస్ జగ న్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి -సం క్షేమానికి ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు , వైయస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను -కార్యక్రమా లను వినియోగించుకుంటూ మహిళలు స్వయం ఉ పాధి తరహా కుటీర ,చిన్న తరహా పరిశ్రమలు ఏర్పా టు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు.

## ఘనంగా కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు స్థానిక వైజంక్షన్ వద్ద గల ఆనం రోటరీ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు హాజరయ్యారు. బీసీ సాధికార సమితి సభ్యులు, స్నేహితుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్నేహితులు శెట్టిపల్లి సాధికార సమితి సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నగరం మహిళా అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, అంగన్వాడి కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి పేరు కప్పల వెలుగు కుమారి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్ ( లంక శ్రీను), టి.డి.పి బీసీ సాధికార కమిటీ శెట్టిబలిజ విభాగం స్టేట్ డైరెక్టర్లు మునసా అప్పారావు, వీరవల్లి శ్రీనివాస్, కోనసీమ డైరెక్టర్ కుడుపూడి బుజ్జి, నరసాపురం పార్లమెంటు కమిటీ డైరెక్టర్ గుడాల శివన్నారాయణ , మాజీ కార్పొరేటర్ కదలి రామకృష్ణ, దాస్యం ప్రసాద్, కుడుపూడి మిత్రబృందం పాల్గొన్నారు




ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 15, డిసెంబరు 2022

## నయా ఉదారవాదం - కార్మికోద్యమం

ప్రస్తుతం ఉత్పత్తి కార్యకలాపాలు జరుగుతున్న చోట్ల పని చేస్తున్న కార్మిక వర్గం అంతర్జాతీయంగా సంఘటితంగా లేకపోవడం పెట్టుబడికి అనుకూలంగా పని చేస్తున్న అంశం. అందువల్లనే పెట్టుబడి ప్రతీ ఉత్పత్తి ప్రదేశంలోనూ కార్మికుల సమరశీలత స్థాయిని కనిష్టంగా ఉంచగలుగుతోంది.నయా ఉదారవాదం కార్మికోద్యమ సంఘటిత శక్తిని ఒకవైపు దెబ్బ తీస్తున్నా, కార్మికుల ప్రతిఘటన పెరుగుతూ వుంది. ఇదే విశేషం.కోవిడ్ వ్యవహారం కాని, ఉక్రెయిన్ యుద్ధం కాని నయా ఉదారవాద విధానాల అమలు కారణంగానే తలెత్తాయి తప్ప ఆ విధానాలతో నిమిత్తం లేకుండా పుట్టుకొచ్చినవి కావు.నయా ఉదారవాద విధానాల అమలు ఒకసారి మొదలవగానే, అది ఎక్కడికక్కడ బలాబలాల పొందికను కార్మిక వర్గానికి ప్రతికూలంగా మార్చేందుకు దారి తీస్తుంది. ఈ మార్పులు సద్యోజనితంగా (స్పాంటేనియస్‌గా) జరుగుతూంటాయి. దీనికి అనేక కారణాలున్నాయి. మొదటిది: పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరించగలిగినా, కార్మికవర్గం అదే విధంగా సంచరించలేకపోవడం. దీనివలన ఆ పెట్టుబడి ఒక దేశపు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా మరో దేశపు కార్మిక వర్గాన్ని పోటీ పెట్టగలుగుతుంది. ఒక దేశంలోని కార్మికవర్గం సమ్మె పోరాటానికి దిగితే, పెట్టుబడి తన ఉత్పత్తి కార్యకలాపాలను మరో దేశానికి తరలించే అవకాశం ఉంటుంది. ఆ విధంగా పెట్టుబడి మరో దేశానికి తరలిపోయే ప్రమాదం ఉంది అన్న బెదిరింపుతోటే కార్మికవర్గపు సమరశీలతను అన్ని దేశాల్లోనూ దెబ్బ తీయగలిగే వీలు ఉంటుంది. కార్మికులు గనుక అంతర్జాతీయంగా సంఘటితపడి వుంటే, తమ సమ్మె పోరాటాలను ఏ ఒక్క దేశానికో గాక అంతర్జాతీయంగా పలు దేశాలకు విస్తరింపజేయగలిగితే, అప్పుడు కార్మికవర్గాన్ని బెదిరించగల శక్తి పెట్టుబడికి అంతగా ఉండదు. అసలు కార్మికోద్యమమే ఉనికిలో లేని ఏదో ఒక కొత్త ప్రదేశానికి తమ ఉత్పత్తి కార్యకలాపాలను తరలించుకుపోతాం అని అప్పుడు కూడా బెదిరించవచ్చు. కాని ఆ విధంగా చేయడం పెట్టుబడికి చాలా ఇబ్బందులతో కూడుకున్న విషయం. ప్రస్తుతం ఉత్పత్తి కార్యకలాపాలు జరుగుతున్న చోట్ల పని చేస్తున్న కార్మిక వర్గం అంతర్జాతీయంగా సంఘటితంగా లేకపోవడం పెట్టుబడికి అనుకూలంగా పని చేస్తున్న అంశం. అందువల్లనే పెట్టుబడి ప్రతీ ఉత్పత్తి ప్రదేశంలోనూ కార్మికుల సమరశీలత స్థాయిని కనిష్టంగా ఉంచగలుగుతోంది. పెట్టుబడి కేంద్రీకరణ జరుగుతున్నకొద్దీ భూగోళం మీద కొన్ని ఎంచుకున్న ప్రదేశాలలో చెల్లాచెదురుగా తన ఉత్పత్తి కార్యకలాపాలను మొత్తంగా గాని, ముక్కలు ముక్కలుగా గాని నిర్వహించగలిగే శక్తి పెట్టుబడికి పెరుగుతుంది. అంటే పెట్టుబడి కేంద్రీకరణ జరుగుతూన్న కొద్దీ భూగోళమంతా చెల్లాచెదురుగా విస్తరించగలిగే లక్షణం బలపడుతుంది. దాంతోబాటు కార్మికవర్గ సమరశీలతను దెబ్బ తీయగల శక్తీ పెరుగుతుంది. ఇక రెండవ అంశం: నయా ఉదారవాద విధానాలు ఉత్పత్తి కార్యకలాపాలను సంపన్న పశ్చిమ దేశాల నుండి సాపేక్షంగా వెనుకబడ్డ వర్ధమాన దేశాలకు తరలించడానికి దారి తీస్తాయి. తద్వారా సంపన్న దేశాలలోని కార్మికవర్గపు బేరసారాల శక్తిని బలహీనపరుస్తాయి. మరోపక్క ఆ వర్ధమాన దేశాలలో కూడా ఇంకా చాలామంది నిరుద్యోగులుగానే కొనసాగుతూ వుంటారు గనుక అక్కడి కార్మికవర్గపు సంఘటిత శక్తి కూడా పెద్దగా పెరిగేది ఉండదు. విస్తారమైన సంఖ్యలో నిరుద్యోగులు ఉన్న వర్ధమాన దేశాలతో లింకు పెట్టడం ద్వారా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికులను అదుపు చేయగలుగుతుంది. అంతకు మునపటి కాలంలో సంపన్న దేశాలలో కార్మికుల స్థితిగతులకు, వర్ధమాన దేశాలలోని కార్మికుల స్థితిగతులకు నడుమ వ్యత్యాసం ఎక్కువగా ఉండేది. అప్పుడు మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచం రెండు వేరు వేరు భాగాలుగా ఉంటూ, పెట్టుబడి కాని, కార్మికులు కాని ఒక భాగం లోనుంచి రెండో భాగం లోకి కదలడానికి వీలు లేనట్టు ఉండేది. ఈ వ్యత్యాసాన్ని తొలగించి, వర్ధమాన దేశాలలోని రిజర్వు కార్మిక సైన్యాన్ని మొత్తం వినియోగించి అక్కడ వృద్ధి శరవేగంగా జరిగేటట్టు చేయవచ్చుననే హామీతో నయా ఉరదారవాద విధానాలు అమలులోకి వచ్చాయి (నిజానికి వర్ధమాన దేశాల వెనుకబాటుకు, దాని పర్యవసానంగా అక్కడ నెలకొన్న భారీ నిరుద్యోగానికి సామ్రాజ్యవాద దోపిడీయే కారణం. కాని నయా ఉదారవాద సిద్ధాంతం ఆ వాదనను గుర్తించదు). కాని నయా ఉదారవాదం ఇచ్చిన ఆ హామీ నెరవేరలేదు సరికదా, వర్ధమాన దేశాలలో ఆ విధానం అమలులోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం మరింత పెరిగింది. అయితే నయా ఉదారవాదం వలన పనులు దొరికిన కార్మికుల సంఖ్య తగ్గినట్టు పెద్దగా కనిపించదు కాని...ప్రతీ కార్మికుడికీ లభించే పనిదినాలు మాత్రం బాగా తగ్గిపోయాయి. చిన్న ఉత్పత్తిదారులకు, రైతు వ్యవసాయానికి ప్రభుత్వాలు అందించే మద్దతు నయా ఉదారవాద కాలంలో తగ్గిపోయింది. ఈ రంగాలలో బడా కార్పొరేట్లు చొరబడడానికే ఆ విధంగా ప్రభుత్వాలు తమ మద్దతును కుదించివేస్తాయి. అదే సమయంలో వస్తువుల, సేవల దిగుమతులు నిరాటంకంగా, ఏ ఆంక్షలూ లేకుండా జరిగేలా ప్రభుత్వాలు విధానాలు అనుసరిస్తాయి. వాటినుండి ఎదురయ్యే పోటీని తట్టుకోడానికి దేశీయంగా ఉత్పత్తిదారులు అనివార్యంగా కొత్త టెక్నాలజీలను ప్రవేశపెట్టవలసి వస్తుంది. దాని వలన నిరుద్యోగం పెరగక తప్పదు. కార్మిక ఉత్పాదకతలో పెరుగుదల వస్తుంది. దాంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. చేతివృత్తులవారు, వ్యవసాయదారులు తమ ఉపాధి కోల్పోయిన కారణంగా పట్టణాలకు ఉద్యోగాల కోసం అంతకంతకూ ఎక్కువగా ఎగబడతారు. నిరుద్యోగ సైన్యం భారీగా పెరుగుతుంది. ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా కార్మికోద్యమం బలహీనపడడానికి దోహదం చేస్తుంది. కార్మికోద్యమ బలహీనతకు దోహదం చేసే మూడో అంశం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ. ప్రైవేటు రంగ కార్మికుల కన్నా ప్రభుత్వ రంగంలో కార్మికులు మెరుగైన స్థితిలో సంఘటితమై ఉంటారు. అమెరికాలో ప్రభుత్వ రంగంలో మూడో వంతు సంఘాలుగా ఏర్పడివుండగా, ప్రైవేటు రంగంలో మాత్రం కేవలం 7 శాతమే సంఘాలుగా ఏర్పడ్డారు. అంటే ప్రైవేటీకరణ వలన కార్మికోద్యమం చప్పబడిపోతుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థలోనే కార్మికవర్గ సమరశీలత సన్నగిల్లుతుంది. ఫ్రాన్స్‌లో ఇప్పటికీ ప్రభుత్వ రంగం గణనీయంగా ఉంది. అందుచేతనే అక్కడ సమరశీలంగా కార్మిక పోరాటాలు జరుగుతున్నాయి. భారతదేశంలో కూడా ప్రభుత్వ రంగం గణనీయంగానే ఉండేది. అందులో కార్మికవర్గానికి ఉజ్వలమైన పోరాట చరిత్ర ఉంది. కాని, క్రమంగా ప్రైవేటీకరణ ఆ పోరాటాలను మరింత క్లిష్టంగా మార్చివేస్తోంది. ఇప్పుడు కార్మికులు ఎక్కువగా చిన్న చిన్న పరిశ్రమల్లోనే సంఘటితం అవుతున్నారు. అయితే ప్రస్తుతం మనకు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది కార్మికోద్యమ సమరశీలత పెల్లుబుకుతున్న ధోరణి. నయా ఉదారవాదం కార్మికోద్యమ సంఘటిత శక్తిని ఒకవైపు దెబ్బ తీస్తున్నా, కార్మికుల ప్రతిఘటన పెరుగుతూవుంది. ఇదే విశేషం. ఈ ఏడాదిలో బ్రిటన్ లోని రైల్వే కార్మికులు పలు సమ్మెలు చేశారు. గడిచిన వేసవిలో వారు చేసినంత పెద్ద సమ్మె ఇటీవలి దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడలేదు. ఇప్పుడు కూడా వాళ్ళ తమ యజమానులు ఇవ్వజూపిన వేతన పెరుగుదల మరీ అల్పంగా ఉందంటూ తిరస్కరించారు.

# గుజరాతీల విజయ రహస్యం



గతమూడు దశాబ్దాలుగా గుజరాత్ లో ప్రతీ సార్వత్రిక, శాసనసభా ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయానికి ప్రవాస గుజరాతీలు అందించిన తోడ్పాటు అవిస్మరణీయమైనది. ఒక్క గుజరాత్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా కమలం వికాసంలో ప్రవాసులు నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇటీవల గుజరాత్, హిమాచల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా పాల్గొంటూనే ప్రవాస గుజరాతీలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బిజెపికి సహాయ సహకారాలను అందిస్తున్న ప్రవాసులను అమిత్ షా అభినందించారు. అమెరికాలోని ప్రతీ నలుగురు భారతీయులలో ఒకరు గుజరాతీ కాగా, గల్ఫ్ దేశాలలో విజయవంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిలో అత్యధికులు గుజరాతీలే. ప్రస్తుతం దేశంలోకెల్లా అగ్రగామి వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న గౌతమ్ అదానీ సైతం గల్ఫ్ నుంచే తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు.అసలు దేశంలోని మిగిలిన ప్రాంతాల కంటే గుజరాతే మొదటి నుంచీ వలసలకు పెట్టింది పేరు. అరేబియా సముద్ర తీరాన ఉండడంతో ఓడలెక్కి విదేశాలకు వెళ్ళడం అక్కడి నుండే మొదలయింది. ఒక గుజరాతీ నిలదొక్కుకోవడానికి యావత్ గుజరాతీ సమాజం ముందుకు వస్తుంది. ఇంగ్లాండ్ లో న్యాయవిద్యనభ్యసించినా ఒక న్యాయవాదిగా విఫలమై చివరకు స్థానికంగా చదివిన మరో న్యాయవాది వద్ద గుమాస్తాగిరి చేసిన మోహన్ దాస్ కరంచంద్ అనే ఒక అనామక యువకుడిని ఆఫ్రికా ప్రవాసం, అక్కడి గుజరాతీ సమాజం మహాత్ముడిగా చేసింది. అదే విధంగా, తన అన్న ప్రోద్బలంతో అరబ్బు దేశమైన యమన్ కు వెళ్ళిన ధీరూభాయి అంబానీకి అక్కడి ప్రవాస గుజరాతీలు సహకరించిన కారణంగానే రిలయన్స్ కంపెనీ ఆవిర్భవించి, ప్రస్తుత స్థాయికి చేరింది. అమెరికా గడ్డపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగత సత్కారాల సభ ఒక చరిత్రాత్మక ఘటనగా చెప్పవచ్చు.ఇలా ప్రవాస నేపథ్యం ఉన్న గుజరాతీలు తమ స్వంత గడ్డ గురించి పట్టించుకోవడం సహజం. బిజెపికి విరాళాలు ఇవ్వడం తమ కనీస కర్తవ్యమని ప్రవాస గుజరాతీలు భావిస్తారు. బిజెపి విస్తృతంగా ప్రచా రం చేసే 'గుజరాత్ అభివృద్ధి నమూనా' నినాదం కూడా ప్రవాస గుజరాతీల సృష్టి. ఎట్టి పరిస్థితులలోనైనా అమెరికాకు వెళ్ళి స్థిరపడడం మాత్రమే జీవిత లక్ష్యంగా గుజరాత్ లోని కొన్ని ప్రాంతాల యువతలో ఉన్నది. ఆ లక్ష్య సాధనకు సక్రమ లేదా అక్రమ మార్గాలతో సంబంధం లేదు. 2007లో తెలంగాణ రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలుగా ఉన్న కాసిపేట లింగయ్య, సోడెం బాపురావుల కుటుంబసభ్యుల పేర పాస్ పోర్టులు పొంది అమెరికాకు వెళ్ళే ప్రయత్నంలో పట్టుబడ్డ గుజరాతీలు మచ్చుకు ఒక ఉదాహరణ మాత్రమే. అభివృద్ధిలో సమానవకాశాలు ఉంటే అడ్డదారిలో అమెరికాకు వెళ్ళడానికి యువత ఎందుకు ప్రాధ్యాన్యమిస్తుందనేది అంతుపట్టని విషయం. సూరత్, అహ్మదాబాద్ నగరాల నుంచి విదేశాలకు వచ్చి వ్యాపారాలు చేసే వారి గురించి గొప్పగా చెప్పుకుంటారు. అయితే దంగ్, మహెసనా ఇత్యాది ప్రాంతాల నుంచి వచ్చి, చాలీచాలనీ జీతాలతో వెట్టి చాకిరీ చేసే వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారనే వాస్తవాన్ని మాత్రం విస్మరిస్తారు.ఆర్థికంగా వ్యాపారవర్గాలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి గుజరాత్ లో జరిగింది కానీ సగటు ప్రజాభివృద్ధి ఇప్పటికీ దేశంలోని పలు ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉన్న విషయాన్ని విస్మరించరాదు. 1990 దశకంలో బేగంపేటలోని విమానాశ్రయం తో పోల్చితే అహ్మదాబాద్ విమానాశ్రయం చాలా వెనుకబడి ఉన్నది. హైదరాబాద్ నుంచి కువైత్, ఒమన్ దేశాలకు అహ్మదాబాద్ మీదుగా విమానాలు రాకపోకలు సాగించేవి. మొదటిసారిగా గుజరాత్ లో మకాం వేసిన అప్పటి బిజెపి ప్రధాన కార్యదర్శి వెంకయ్యనాయుడు ఈ రకంగా నడిచే విమానం ద్వారా ఒకసారి హైదరాబాద్ నుంచి పచ్చళ్ళను తెప్పించుకొన్నారు. ఆ కాలంలో అహ్మదాబాద్ లో ఆగే మన తెలుగు ప్రవాసులు విమానాశ్రయాన్ని లేదా నగరాన్ని చూసి ముక్కున వేలేసుకోనేవారు.ఆర్థికాభివృద్ధి క్రమంలో సామాజిక సమతుల్యత దెబ్బతిన్నది. సోమనాథ్ మందిరం విధ్వంసం మొదలు స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారి రక్తం ఏరులై ప్రవహించిన 1969 అహ్మదాబాద్ మతకలహాలు, ఆ తర్వాత గోధ్రా అల్లర్లతో దేశ రాజకీయాలను సమూలంగా మార్చింది గుజరాత్ నేల. మతం ఆధారంగా దేశ విభజనకు పట్టుబట్టిన మహమ్మద్ అలీ జిన్నా స్వయాన ఒక గుజరాతీ. ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కూడా విదేశాలలోని గుజరాతీల పట్ల ప్రత్యేక అభిమానాన్ని వ్యక్తం చేసే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక వారితో పాటు ఇతర ప్రవాస భారతీయులను రాజకీయంగా తన వైపు ఆకర్షించుకోవడంలో సఫలీకృతులయ్యా రు. భావోద్వేగ రాజకీయాల ఆధారంగా దేశవిదేశాలలో ఉన్న ఎవరినైనా బిజెపి వదలడం లేదు. అగ్రనాయకత్వంలో ఈ రకమైన ప్రబల ఆకాంక్ష, చిత్తశుద్ధి, దృఢసంకల్పం ఉన్నప్పుడు కమలం వికసించడం సహజమే కదా.

# మోదీ మినహా బీజేపీ బలమేమిటి?

ఇటీవల గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు పలు ప్రధానమైన అంశాలను స్పష్టం చేశాయి. దేశ రాజకీయాల్లో బిజెపి ఒక ప్రబల శక్తిగా వర్ధిల్లడానికి ప్రధాన కారణం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్న విషయమై ఎవరికీ పెద్దగా భేదాభిప్రాయం లేదు. గుజరాత్ లో బాగా దెబ్బతిన్నప్పటికీ కాంగ్రెస్ ను పూర్తిగా తుడిచిపెట్టడం సాధ్యం కాదని, ప్రజల అసంతృప్తిని ఎదుర్కొనేందుకు కేవలం మోదీ హవా మాత్రమే సరిపోదని హిమాచల్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. కాంగ్రెస్ బలహీనమైన చోట ఆమ్ ఆద్మీ లాంటి ప్రాంతీయ పార్టీ ప్రవేశిస్తే ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నాం ్న విషయం గతంలో పంజాబ్ నిరూపిస్తే, ఇప్పుడు గుజరాత్ లో ఆ పార్టీకి వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించకుండా కేవలం 0.1 శాతం ఓట్లు సాధించి, అన్ని సీట్లలో డిపాజిట్ కోల్పోయిన ఆప్ ఈసారి దాదాపు 13 శాతం ఓట్లతో 5 సీట్లు సాధించడం విస్మరించదగిన పరిణామం కాదు. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో 15 శాతం ఓట్లు తగ్గాయి. అందులో కేవలం 5 శాతం బిజెపి వైపు మొగ్గు చూపితే 10 శాతం ఆప్ వైపు మళ్లాయి. మోదీ వ్యక్తిగత ప్రచారంతో పాటు ముక్కోణపు పోటీ వల్ల గుజరాత్ లో బిజెపి ఘన విజయం సాధించడంలో విశేషం లేదు కానీ ప్రతి ప్రాంతంలోనూ సంస్థాగత బలం ఉన్న కాంగ్రెస్ ఇంతగా కునారిల్లిపోవడానికి కారణం ఏమిటి? 2017లో బిజెపి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కూడా విజయం సాధించిన కాంగ్రెస్ ఈసారి ఎందుకు పేలవమైన ప్రదర్శన చేసింది?రెండు నెలల క్రితం సిఎస్-డిఎస్-లోక్ నీతి నిర్వహించిన సర్వేలో గుజరాత్ లో 54 శాతం మంది ప్రజలు మార్పుకావాలని చెప్పినప్పటికీ ఆ ప్రజల విశ్వాసం చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమైంది. మరో వైపు మోదీ గుజరాత్ లో ఇవే తన చివరి ఎన్నికలన్నట్లుగా పోరాడారు. స్వంత గడ్డకు చెందిన నేత ప్రధానమంత్రి కావడం, ఆత్మగౌరవ నినాదాన్ని చేపట్టడం, మీలో ఒకడినంటూ ఎండా, వానల్ని లెక్క చేయకుండా వందలాది కిలోమీటర్లు రోడ్ షోలు నిర్వహించడం ప్రజల్లో సానుభూతిని రేకెత్తించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దుతో పాటు హిందూత్వ ఎజెండా పెద్దగా ఫలించలేదని, కేవలం మోదీ మూలంగానే గుజరాత్ లో మరోసారి విజయం సాధించగలిగామని బిజెపి నేతలే అంటున్నారు. యోగి ఆదిత్యనాథ్ తో పాటు ఇతర ప్రాంతాల నేతల సభలకు జనం పెద్దగా హాజరు కాలేదు కాని మోదీ సభలకు ప్రజలు వెల్లువెత్తారు.అయితే గుజరాత్ ఎన్నికల ఫలితాలు దేశ మనోభావాలను ప్రతిబింబిస్తాయా అన్నది చర్చనీయాంశం అవుతోంది. ఏ రాష్ట్ర ఎన్నికలూ మొత్తం దేశ ప్రజల మనోభావాలను ప్రతిబింబించే అవకాశాలు లేవు. అలా అయితే హిమాచల్ ఎన్నికల ఫలితాలు కూడా దేశ ప్రజల మనోభావాలను ప్రతిఫలిస్తాయని వాదించాల్సి ఉంటుంది. గుజరాత్ ఎన్నికల ఫలితాలు దేశంలో ఉన్న పరిస్థితికి సంకేతాలు కావని ఎన్ సిపి నేత శరద్ పవార్ అనడంలో వాస్తవం ఉన్నది. 2017లో గుజరాత్, హిమాచల్ లలో బిజెపి విజయం సాధించినప్పటికీ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ లలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.గుజరాత్ లో కనపడ్డ మోదీ ప్రభంజనం హిమాచల్ ప్రదేశ్ లో ఎందుకు వీయలేదు, మోదీ ప్రచారం చేసిన డబుల్ ఇంజన్ సర్కార్ నినాదం హిమాచల్ ప్రజలు ఎందుకు స్వీకరించలేదో కూడా చర్చనీయాంశం కావాలి. గుజరాత్ లో లాగా హిమాచల్ లో కూడా ఆయన పూర్తి శక్తి ప్రదర్శించారు. ఆరు నెలల ముందే తన ప్రచారాన్ని ప్రారంభించారు. మే నెలలో ధర్మశాలలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో రెండు రోజుల పాటు సమావేశాలు ఏర్పర్చి మోదీ ప్రసంగించారు. కేంద్రంలో తన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్లయిన సందర్భంగా సిమ్లాలో ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ తో కలిసి ఓపెన్ జీప్ లో భారీ రోడ్ షోను నిర్వహించారు. అప్పటి నుంచీ నవంబర్ లో ఎన్నికలు జరిగేంత వరకూ హిమాచల్ అంతటా సుడిగాలిలా నెలకు రెండు, మూడు పర్యటనలు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఒకే రోజు పలు ర్యాలీలు నిర్వహించారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్, ఐఐటి, పలు జల విద్యుత్ ప్రాజెక్టులు, బిలాస్ పూర్ లో ఎయిమ్స్, ఔషధ పరికరాల పార్కు, జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టులు పుంఖానుపుంఖాలుగా ప్రారంభించారు. మీరు వేసే ప్రతి ఓటు ప్రధానిగా నేను బలం పుంజుకునేలా చేస్తుంది అని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి, అస్థిరత, కుంభకోణాలు తాండవిస్తాయని, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని హెచ్చరించారు. గుజరాత్ లో లాగా మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్ తో పాటు పలువురు ముఖ్యమంత్రులు సభలు నిర్వహించారు. అయినప్పటికీ హిమాచల్ లో బిజెపికి బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ మాత్రమే కనపడడంతో ప్రజలు ఆ పార్టీ వైపు మొగ్గు చూపారు. గుజరాత్ లో లాగా హిమాచల్ లో మోదీ స్థానికుడు కారు కనుక అక్కడ ఆత్మగౌరవ నినాదాన్ని మోదీ చేపట్టలేదు. స్థానిక ప్రజల అసంతృప్తిని మోదీ జనాకర్షణ అధిగమించలేకపోయింది. కాంగ్రెస్ లో ఎన్ని లుకలుకలు ఉన్నప్పటికీ ప్రజలు తప్పనిసరి పరిస్థితిలో ఆ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతోంది. నిజంగా కాంగ్రెస్ బలోపేతమై, ప్రజల్లో ఉధృతంగా ప్రవేశించి, ప్రజా సమస్యల్ని ప్రస్తావించి కోల్పోయిన అభిమానాన్ని చూరగొంటే ఆ పార్టీ పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేదనడంలో సందేహం లేదు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీయే ఆలోచించుకోవాలి. ఇవాళ హిమాచల్ లో స్థానిక కారణాల వల్ల కాంగ్రెస్ గెలిచినప్పటికీ దేశవ్యాప్తంగా ఆ పార్టీ చాలా దయనీయ స్థితిలో ఉన్నది. 2023లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, కర్ణాటక, తెలంగాణతో పాటు పది రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ భవిష్యత్ ను తేల్చనున్నాయి. 2019లో కాంగ్రెస్ 421 అసెంబ్లీ సీట్లకు పోటీ చేస్తే 198 సీట్లలో డిపాజిట్ కోల్పోయింది. ఉత్తరప్రదేశ్ లో ఒకప్పుడు రాజీవ్ గాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన అమేథీలో నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ కు డిపాజిట్ దక్కలేదు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయబరేలీలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతైంది. భవిష్యత్ లో ఇక ఉత్తరప్రదేశ్ లో పోటీ చేసే విషయం గాంధీ కుటుంబం మరిచిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది. నిజానికి ప్రస్తుతం దేశంలోని 4033 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకున్న స్థానాలు కేవలం 650 మాత్రమే. 1182 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయింది. 2017 గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటులో డిపాజిట్ కోల్పోగా, ఈ ఎన్నికల్లో 42 సీట్లలో డిపాజిట్ కోల్పోయింది. దాదాపు 12 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు ఎమ్మెల్యేలు లేకపోవడమో, లేక ఒకరిద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండడమో గమనించవచ్చు. ఆప్ మూలంగా కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా క్షీణించే పరిస్థితి ఏర్పడింది. 2019 లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పోటీ చేసిన కేరళలోని వాయనాడులో కాంగ్రెస్ కు 64.81 శాతం ఓట్లు రాగా, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గంలో ఆ పార్టీ ఓట్లు 27 శాతం తగ్గిపోయాయి. కేరళలో మోదీ హవా ఏమీ లేదు. మరి కాంగ్రెస్ ఓట్లు ఎందుకు తగ్గినట్లు? బిజెపి వైపు నుంచి చూస్తే 4033 అసెంబ్లీ స్థానాల్లో బిజెపి గెలుచుకున్న స్థానాలు 1383 మాత్రమే. ఇందులో దాదాపు 830 సీట్లు గుజరాత్, ఏడు ఉత్తరాది రాష్ట్రాల్లోనే సాధించుకుంది. దేశ వ్యాప్తంగా బిజెపి కూడా దాదాపు 583 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయింది. అసెంబ్లీ స్థానాల రీత్యా బిజెపి మొత్తం సీట్లలో 32 శాతమే గెలుచుకోగలిగింది, ఇప్పటికీ సగం అసెంబ్లీ సీట్లు ప్రాంతీయ పార్టీల చేతుల్లోనే ఉన్నాయి. మరి బిజెపి దేశవ్యాప్త పార్టీ అయ్యేందుకు మోదీ రానున్న రెండేళ్లలో మరింత కృషి చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలే ఆయనకు ఎక్కువ శిరోభారం అని చెప్పక తప్పదు.మరో ఏడాదిన్నర కాలంలో సార్వత్రిక ఎన్నికలున్న రీత్యా బిజెపి ముందు తీవ్రంగా ఆలోచించదగ్గ అంశాలు ఎన్నో ఉన్నాయి.

## విద్యుత్ ను పొదుపుగా!



అమలాపురం డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: బాధ్యత గల పౌరులుగా విద్యుత్ వృధాను అరికట్టి విద్యుత్ శక్తిని సరైన రీతిలో వినియోగించడం ద్వారా భావితరాలకు ఇంధన వనరులు అందుబాటులో ఉండేలా బాధ్యతతో వినియోగించాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రోజు బుధవారం ఉదయం జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు పురస్కరించుకొని ట్రాన్స్కో సిబ్బంది ఆధ్వర్యం లో స్థానిక కలెక్టరేట్ నుండి ఎర్ర వంతెన వరకు నిర్వహించిన ర్యాలీ ని ఆయన కలెక్టరేట్ నందు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ను పొదుపుగా వాడాలనే అంశాలపై అవగాహన పెంపొంది స్తారని తెలిపారు.విద్యుత్ ను ఆదా చేద్దాం - మన జాతీయ ప్రకృతి సంపదను కాపాడుదాం ,విద్యుత్ ను ఆదా చేద్దాం - మన పర్యావర ణాన్ని కాపాడుదాం విద్యుత్ ను వాడుకుందాం వృదాను అరికడదాం విద్యుత్ ఆదా అనే యజ్ఞానికి మనం అందరం - నడుంబిగిద్దాం ఈ రోజే పొదుపు చర్యలు చేపడదామని రేపటి ఉజ్జ్వల భవితకు పునాది వేద్దాం విద్యుత్ ను ఆదా చేద్దాం- మరొకరికి వెలుగునిద్దాం కష్టంగాకాదు ఇష్టంగా పొదుపు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం ఇంటింటా విద్యుత్ పొదుపు - ఊరూరా వెలుగు అంటూ నినాదాలతో కలెక్టరేట్ నుంచి ఎర్ర వంతెన వరకు ట్రాన్స్కో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ట్రాన్స్కో డివిజ నల్ ఇంజనీర్లు,సహా ఇంజనీర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## 70 లక్షల రూపాయల వ్యయంతో కోటప్పకొండ - పమిడిమర్రు రోడ్డు పనులకు శంఖుస్థాపన



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ తిరునాళ్ళ నేపథ్యంలో ఈ ఏడాది ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసే కోటప్పకొండ - పమిడిమర్రు రోడ్డు పనులకు గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు .అనంతరం మీడియాతో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో సంక్షేమం తప్ప అభివృద్ధి లేదు అని విమర్శించేవారు కోటప్పకొండ ను చూసి మాట్లాడాలి అన్నారు. గతేడాది నరసరావుపేట వద్ద నుంచి కొండ వరకు కొత్త బిటి రోడ్డు ఏర్పాటు చేయగా.. ఈ ఏడాది 70 లక్షల రూపాయల వ్యయంతో కోటప్పకొండ - పమిడిమర్రు రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయడం జరిగింది అన్నారు. ట్రాఫిక్ కి ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొండకి వచ్చిన వారు... పమిడిమర్రు వయా %జీచీఖ% కళాశాల మీదగా వినుకొండ రోడ్డుకు వచ్చి నరసరావుపేట చేరుకునేలా రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. అలాగే కొండ దిగువున అర్చ్... కలువ వద్ద శివ కుటుంబ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారులి అనంతరం పమిడిమర్రు, కొండకావురు, గురవాయపాలెం, యలమంద బ్రిడ్జిలను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ శ్రీనివాస రావు , సర్పంచ్లు వెన్నపూస నాగిరెడ్డి , దాసరి శ్రీనివాస రావు , ఎంపీటీసీ సేతు , మాజీ ఎంపీపీ తన్నీరు శ్రీనివాస రావు , గ్రామాల పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

## టిట్కో హౌస్ పనులను పరిశీలిస్తున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్



రామచంద్రాపురం డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం రామచంద్రపురం పట్టణం లో ఈనెల 20వ తారీఖున నూతనంగా ప్రారంభోత్సవ టిట్కో హౌస్ అక్కడ ఉన్న పనులను, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ బుదవారం పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



భీమవరం, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ గడపగడపకు తిరిగి గత మూడేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం అయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని దీనిలో భాగంగా యనమదుర్రు గ్రామానికి ఈ మూడేళ్ల పాలనలో 1297 కుటుంబాలకు 15 కోట్ల 50 లక్షల 56 వేల 381రూపాయల మేర లబ్ది జరిగిందని ఆక్వా సబ్సిడీ నిమిత్తం 37 సర్వీసులకు గాను ఒక కోటి 31 లక్ష 93 వేల 595 రూపాయల మేర లబ్ది జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఈ మూడేళ్ల పాలనలో 98 శాతానికి పైగా అమలు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్ర ప్రభు, జేఈలు నరసయ్య, శశి కుమార్, శ్రీనివాస్, కనకారావు, సర్పంచులు నాగిడి నారాయణస్వామి, జల్లా కొండయ్య, ఆరేటి వీర వెంకటస్వామి నాయుడు, తిరుమాని శ్రీనివాస్, రాట్నాల స్వామి, గ్రామ ఉపసర్పంచ్ తిరుమల విజయరామ్, నాయకులు కోటా ఏసురత్నం, బద్దా శాంతారావు, కాటూరి ఎస్సై, ఎడ్లపల్లి లక్ష్మణ స్వామి, పసనకర్ల మురళీకృష్ణ, తులా రాంబాబు, దేవభక్తుల దుర్గ, మెల్ల రాంబాబు, చిన్నమిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, బొక్క గోపి, కొప్పర్తి సత్యనారాయణ, ఏఎస్ రాజు, మల్లుల శ్రీనివాసరావు, కోమటి రాంబాబు, చిలకపాటి ప్రకాష్, గొట్టుముక్కల పద్మరాజు, జడ్డు తాతాలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



పాలకొల్లు, డిసెంబరు14 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగుతుందని అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు. బుధవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజులలోపు రైతులకు నగదు జమ జరుగుతుందని ధాన్యం రవాణాను ప్రభుత్వం చేపడితే ఏజెన్సీకి రవాణా ఖర్చులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతు స్వయంగా రవాణా, గన్ని బ్యాగులు, హమాలీలను ఏర్పాటు చేసుకుంటే ధాన్యం డబ్బుతో పాటు సదరు ఖర్చులను కూడా రైతు ఖాతాలో నేరుగా జమ చేస్తామని అన్నారు. గన్ని బ్యాగులకు ఇబ్బందిలేదని ఇప్పటికే గన్నిబాగులు జిల్లాలోని అన్ని ఆర్ బి కె కేంద్రాలలో సిద్ధంగా ఉంచడం జరిగిందని ఏటువంటి సమస్య తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలని నిర్లక్ష్యం, అలసత్వం వహించినా, పిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు అన్నారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలో ఎంతమంది రైతుల దగ్గర నుండి ఎంత మొత్తం ధాన్యం కొనుగోలు చేశారు, ఎంతమంది రైతులకు డబ్బులు చెల్లించారు, ఇంకా ఎంతమంది రైతులకు డబ్బులు చెల్లించవలసి ఉంది తదితర వివరాలను కలెక్టరు పరిశీలించారు. అనంతరం లంకలకోడేరులోని వెంకట సాయి రైస్ మిల్లును కలెక్టరు తనిఖీచేశారు. ఈ రైస్ మిల్లుకు ఇప్పటివరకు ఎంత ధాన్యం తరలించారు, ఇంకా ఎంత ధాన్యాన్ని మిల్లుకు సరఫరా చేయాలి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వల రికార్డులను పరిశీలించారు. ధాన్యం నిల్వలలో వ్యత్యాసాలు ఉంటే సంబంధిత యాజమాన్యపై చర్యలు ఉంటాయని కలెక్టరు హెచ్చరించారు. ఈ తనిఖీలలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఎన్.సరోజ, ఏ.యస్.వో యం.రవి శంకర్, వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్ రహీమ్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలతోనే ఇంధన పొదుపు చేయవచ్చు: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 ( ప్రజా పాలన ప్రతినిధి): జాతీయ ఇంధన పొందుపు వారోత్సవాలు పురస్కరించుకుని పల్నాడు జిల్లా నరసరావుపేట సి. పి. డి. సి. యల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి చేతులుమీదుగా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ భావితరాలకు వారి వారి అవసరాలు తీర్చడానికి విద్యుత్ ఎంతో అవసరం ఉంటుంది అని, విద్యుత్ వాడకం దారులు విద్యుత్ అవసరం లేని సమయంలో తప్పనిసరిగా "స్విచ్చాఫ్"చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా తక్కువ విద్యుత్ తీసుకునే "యల్. ఈ. డి బలుబులు,ట్యూబులైట్స్, ఫాన్స్, వాడాలి అని, స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలు వాడటం వల్ల విద్యుత్ ను పొదుపుగా వాడవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్ బంగారయ్య పాల్గొన్నారు.

# పత్తి నాణ్యతను బట్టే విదేశీ గిరాకీ



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: విదేశీ మార్కెట్ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మన దేశంలో పత్తి పంటను రైతాంగం పండిస్తోందని, అయితే సరైన గిట్టుబాటు ధర రావడం లేదనే అసంతృప్తి పత్తి రైతుల్లో కనిపిస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి దర్శన్ జరదోష్ పేర్కొన్నారు. లోక్‌సభలో వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ దేశంలో పత్తి పంట సాగుకు రైతాంగం ఆసక్తి కనబర్చడం లేదని, రైతులను ప్రోత్సహించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటోందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర జౌళి శాఖ మంత్రి దర్శన్ జరదోష్ ఎంపీ భరత్ కు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మన దేశంలో ప్రధానంగా గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణా రాష్ట్రాలలో 65 శాతం పత్తి ఉత్పత్తి అవుతోందని మంత్రి పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలలో చూసుకుంటే అత్యల్పంగా తమిళనాడు రాష్ట్రం ఉందన్నారు. ఈ సంవత్సరం గరిష్ఠంగా గుజరాత్ రాష్ట్రంలో 91.83 లక్షల బేళ్ళ ఉత్పత్తి కాగా, ఆ తరువాత స్థానంలో మహారాష్ట్ర, తెలంగాణా ఉన్నాయని వివరించారు. 2020-21 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 352.48 లక్షల బేళ్ళు, ఆ మరుసటి సంవత్సరం 312.03 లక్షల బేళ్ళు, ప్రస్తుత సంవత్సరం 341.91 లక్షల బేళ్ళ పత్తి ఉత్పత్తి అయినట్టు కేంద్ర జౌళి శాఖ మంత్రి వివరించారు. ఈ సంవత్సరం మహారాష్ట్రలో 80.25 లక్షల బేళ్ళు, గుజరాత్ లో 91.83 లక్షలు, తెలంగాణా లో 53.25 లక్షల బేళ్ళు ఉత్పత్తి అయినట్టు మంత్రి తెలిపారు. ఇక మిగిలిన రాష్ట్రాల వారీగా చూసుకుంటే రాజస్థాన్ లో ఈ సంవత్సరం 27.12 లక్షల బేళ్ళు, కర్ణాటక 21.04, హర్యానా 17.21, ఆంధ్రప్రదేశ్ 17.85, మధ్యప్రదేశ్ 15.19, పంజాబ్ 9.22, ఒడిషా 6.82, తమిళనాడు 1.87 లక్షల బేళ్ళు పత్తి ఉత్పత్తి అయినట్టు కేంద్ర మంత్రి దరశన్ జరదోష్ ఎంపీ భరత్ కు వివరించారు. మొత్తంగా చూసుకుంటే గుజరాత్ రాష్ట్రంలో పత్తి అధికోత్పత్తి సాధించగా, తెలంగాణాలో గత రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే తక్కువే అన్నారు. తమిళనాడు మినహాయిస్తే రాజస్థాన్, కర్ణాటక, హర్యానా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, ఒడిషా రాష్ట్రాలలో గత సంవత్సరం కంటే కాస్త ఎక్కువ ఉత్పత్తినే ఈ సంవత్సరం పత్తి రైతులు సాధించారని, మరింత ప్రోత్సాహవంతంగా రానున్న కాలంలో పండిస్తారనే ఆశాభావాన్ని కేంద్ర జౌళి శాఖ మంత్రి దర్శన్ జరదోష్ వ్యక్తం చేశారు. ప్రస్తుత పత్తి సీజన్ (2022-23)లో ఎగుమతి 40 లక్షల బేళ్ళు ఉంటుందని ఎంపీ భరత్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జౌళి శాఖ మంత్రి చెప్పారు.

## పల్నాడు జిల్లా అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులుగా మాందా మార్క్



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 14. (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులుగా మందా మార్కు నియమించినట్లు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి తెలిపారు. బుధవారం స్థానిక నరసరావుపేట విజయ రెసిడెన్సీలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాల్వ రవి మాట్లాడుతూ పల్నాడు జిల్లా అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షులుగా మంద మార్క్ ను ప్రకటించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని ఇండియన్ కరెన్సీ పై ముద్రించాలని చేస్తున్న పోరాటంలో అన్ని ప్రజా సంఘాలు, అన్ని పార్టీల వారు పాల్గొనాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు గంగవరపు ఈశ్వరమ్మ , నరసరావుపేట నియోజకవర్గ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ మహిళ అధ్యక్షురాలు దొడ్డ ఇందిరా,మెగవతు లక్ష్మి భాయ్,పల్లేపోగు చంటి,జ్యోతి విజయ కుమారి,కాకి కోటమ్మ, మాటురి శివ పార్వతి,సయ్యద్ మస్తాన్,కోటి భాయ్,బత్తుల యంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్‌రేట్ సుబ్బారావు



అంబాజీపేట డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజవర్గం అంబాజీపేట మండలం నందంపూడి గ్రామంలో ఈ రోజు బుదవారం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి! కార్యక్రమం తెలుగు దేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేత అర్జున్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు డాక్టరేట్ నాగబత్తు వెంకట సుబ్బారావు హాజరయ్యారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ మూడున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మా నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన వితువు పలికారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు దంతులూరి శ్రీను రాజు పార్లమెంట్ అధికార ప్రతినిధి డీవీవీ సత్యనారాయణ కష్టర్ ఇన్ చార్జ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగా బత్తుల వెంకటసుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు వడ్లమాని పద్మావతి, గ్రామ సెక్రెటరీ వృత్పత్తి నారాయణరావు గారు మిద్దెల శ్రీను , పితాని వీర రాఘవులు పితాని సత్యనారాయణ సిహెచ్ వి ఎస్ రాజు ముత్తాబత్తుల నాగేశ్వరరావు మట్టపర్తి సూరిబాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోదావరి కాలుష్యంపై కేంద్ర జల శక్తి మంత్రి సానుకూల స్పందన

## ఓ.ఎన్.జి.సి విశ్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎం.ఆర్.శేఖర్ వెల్లడి



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:పేపర్ మిల్లు వ్యర్థాలతో కలుషితమవుతున్న గోదావరి నదిని పరి రక్షించే విషయమై కేంద్ర జల శక్తి మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ సానుకూలంగా స్పందించారని ఓ.ఎన్.జి.సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎం.ఆర్ శేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక పుష్కరాల రేవులో అయన గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 11న ఇక్కడ ఏర్పాటైన సభలో వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ కు సిటిజన్ ఫోరం ఆఫ్ రాజమండ్రి తరపున వినతి పత్రం ఇచ్చామని, ఆ మేరకు కేవలం 24 గంటల వ్యవధిలోనే వారు కేంద్ర జల శక్తి మంత్రికి ఆ వినతిని అందజేసి, సానుకూల స్పందన రాబట్టడం ఈ జల ఉద్యమానికి కొత్త ఆశను అందించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ ద్వారా రాజేంద్ర సింగ్ ఇక్కడికి రావడం, ఇక్కడ పేపర్ మిల్లు వల్ల గోదావరి నది ఏ విధంగా కలుషితమవు తున్నదో స్వయంగా అవగాహన చేసుకొని,వెంటనే రాజమండ్రి నుంచి అత్యవసరంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర జల శక్తి మంత్రి కి వినతి చేయడాన్ని గొప్ప స్పందనగా ఆయన వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో జరుగుతున్న గోదావరి కాలుష్యాన్ని పరిశీలించేందుకు జల శక్తి మంత్రి జనవరిలో ఇక్కడికి వచ్చేందుకు అంగీకరించారని ఆయన వెల్లడించారు. ఇందుకు కారణమైన సామాజిక జల,పరి రక్షణ నేతలు రాజేంద్ర సింగ్,బొలి శెట్టి సత్యనారాయణకు ఆయన సిటిజన్ ఫోరం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇది టీకే విశ్వేశ్వరరెడ్డి చేస్తున్న ఉద్యమం కాదని,ప్రజల కోసం రాజకీయాలకు అతీతంగా చేస్తున్న ఉద్యమమని స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి రాజకీయాలను ఆపాదించడం మంచిది కాదని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం నదులను, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత పరిశ్రమలదే శేఖర్ వ్యాఖ్యానించారు. పేపరు మిల్లు వ్యర్థాలతో మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వెలువడే వ్యర్థ జలాలు కూడా గోదావరి నదిలో కలుస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. పేపర్ మిల్లు వ్యర్థ జలాలను నియంత్రించే క్రమంలో తాత్కాలిక పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని కోరారు.

**పోస్ట్ కార్డు ఉద్యమానికి ఊతం ఇవ్వండి:**

గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడుటీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూతాగడానికి మంచి నీళ్ళు, పుణ్య స్నానాలకు శుభ్రమైన నీళ్ళు ఇవ్వాలని కోరుతూ తాను చేస్తున్న ఉద్యమానికి అన్ని పార్టీలు, అన్ని వర్గాల వారు మద్దతు ఇవ్వడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దీక్షపై వస్తున్న వ్యాఖ్యలపై తాను ఏమీ మాట్లాడలేనని చెప్పారు. ఎవరు ఎన్ని రకాలుగా విమర్శించినా, పేపర్ మిల్లు వారు ఏ విధంగా దాడులకు ప్రయత్నించినా తన ఉద్యమం ఆగబోదని స్పష్టం చేశారు . అంతా అయ్యాక వాటికి సమాధానాలు చెపుతానని ఆయన స్పష్టం చేశారు. ఒక బృహత్తర యజ్ఞంలో తాను ఉన్నానని కాబట్టి ఇప్పుడు వాటిపై వ్యాఖ్యలు చేయనని తెలిపారు. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల 15 న పోస్ట్ కార్డు ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా స్పందించాలని కోరారు. రాష్ట్ర పతి, ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి, గవర్నర్,లకు గోదావరి పరిరక్షణపై పోస్ట్ కార్డులు రాసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఎల్.వి.ప్రసాద్,మర్రి బాబ్జీ, టి.వి.రమణ, బర్రే కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

**జల దీక్ష తో పేపర్ మిల్లు పై నిరసన:**

పేపర్ మిల్లు వ్యర్థ జలాలు గోదావరి లోకలపరాదని సిటిజన్ ఫోరం ఆఫ్ రాజమండ్రి, మత్స్య కారులు సంఘం సంయుక్తంగా నిరసన తెలిపారు. ఈ మేరకు మత్స్య కారులు గోదావరి నీళ్ళ లోకి దిగి జల దీక్ష చేపట్టారు. పేపర్ మిల్లు కాలుష్యం వల్ల చేపలు చనిపోతున్నారని పలువురు మత్స్య కారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విపత్తు వల్ల మత్స్య సంపద తగ్గి, తాము జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. జల దీక్ష లో డి.ఎం.ఆర్.శేఖర్, టి.కె.విశ్వేశ్వర రెడ్డి, బర్రే కొండబాబు,ఎల్.వి.ప్రసాద్,కొంచాడ ఈశ్వర్, కొర్నాని అను యాదవ్, ఉప్పాడ కోటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాగిజావ వలన ఎన్నో ప్రయోజనాలు..: పలనాడు జిల్లా కలెక్టర్ లోతేటి.శివశంకర్



పలనాడు జిల్లా,అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: –రాగి జావ వలన చాలా ఉన్నాయని,ప్రతి రోజూ జావను సేవించినట్లైతే ఆరోగ్య వంతంగా ఉంటారని జిల్లా కలెక్టర్ లతోటి శివశంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.మంగళవారం శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థలకు రాగి జావ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు.కలెక్టర్ మాట్లాడుతూ రాగి జావ సేవించడం ఆరోగ్య సూత్రాలలో ఒకటని,ప్రతి ఒక్కరు జావను సేవించడం అలవరుచుకోవాలన్నారు.జావను ఉచితంగా పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన అన్నపూర్ణ సత్య సాయి ట్రస్టు, కర్ణాటక,స్థానిక శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపి,అమలకు కృషి చేసిన వివిధ శాఖలకు చెందిన అధికారులను కలెక్టర్ లతోటి శివశంకర్ ప్రశంసించారు.అమ్మ ఒడికి అందజేసిన సొమ్మును విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్.అనంతరం సత్యసాయి ట్రస్టు వారు ఉచితంగా అందించిన రాగి జావను కలెక్టర్,ఎమ్మెల్యే నంబూరు శివశంకర్లు విద్యార్థులకు అందజేశారు.ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతిభా పురస్కారాలలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ పదోతరగతి వార్షక పరీక్షలలో ప్రతిభను కనబరిచిన 30మంది విద్యార్థులకు ట్యాబులు కలెక్టర్,ఎమ్మెల్యేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యం.పి.పి.మేకల హనుమంతురావు, జడ్పీటీసీ కరుణకుమారి,ఎక్స్అఫీసియో షేక్ హస్మీ,యం.పి.డి.ఒ.పి.మాధురి, ఎమ్మార్వో విజయశ్రీ,నిమ్మా విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సృజాత్మకత విద్యతోనే విద్యార్థులు కు మానసిక పరిపక్వత: విద్యాశాఖాధికారి మేడా.శ్రీనివాసరావు



పల్నాడు జిల్లా అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: –మండల కేంద్రమైన అమరావతి సెయింట్ ఆగస్టిన్ పాఠశాలలో మంగళవారం విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. సైన్సు ఎగ్జిబిషన్ను యం.పి.పి.మేకల హనుమంతురావు,మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావులు ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో మండలంలోని జడ్పీ,యు.పి మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు సహకారంతో తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులు ప్రదర్శించారు.విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు అతిధులను, ప్రదర్శనకు విచ్చేసిన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఎగ్జిబిషను విచ్చేసిన 500మంది విద్యార్థులకు అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల సహకారంతో మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావులు భోజనాలు ఏర్పాటు చేయించారు.ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయ నున్నట్లు విద్యాశాఖాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి డిఎస్పీగా ఆదినారాయణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలసిన సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ నూతన డిఎస్పీ %దీ%.ఆదినారాయణ . విజయవాడ సిటీ పోలీస్ కమిషనరేట్లోని విభాగంలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తూ, సాధారణ బదిలీల్లో సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ కు డిఎస్పీగా నియమితులవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సత్తెనపల్లి సబ్ డివిజన్ డిఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసి,పుష్పగుచ్ఛం అందజేసినారు.పల్నాడు జిల్లా వాసులకు డిఎస్పీ ఆదినారాయణ సుపరిచితులే...ఆయన గతంలో నరసరావుపేట 2వ పట్టణం సీఐగా, సత్తెనపల్లి రూరల్ సీఐగా పనిచేసినారు.ప్రస్తుత డిఎస్పీ విజయభాస్కర్ రెడ్డి మంగళగిరిలోని డిజీపీ కార్యాలయానికి బదిలీ అవ్వడం జరిగినది.

## రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండటం జీవించటం పట్ల అవగాహన కలిగి ఉన్నట్లే: జిల్లా రవాణా అధికారి చంద్రశేఖర్ రెడ్డి




బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 14.మంగళవారం బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ఆవరణలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో %ఋ% చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలను అర్థం చేసుకొని జీవితం లో ఆచరించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల జరుగు ప్రమాదాలను గురించి వివరించారు అంతేకాకుండామాదకద్రవ్యాలు, వినియోగించేవారు డ్రైవింగ్ కి దూరంగా ఉండాలని, ఒకవేళ అలా కాదని మత్తు పదార్థాలు సేవించి వాహనం నడిపి పట్టుబడితే శిక్షలు కఠినముగా ఉంటాయని వివరించారు.వాహనదారులు విధిగా హెల్మెట్ వాడటం వల్ల, ఎవరికి వారు తీసుకునే ఆత్మ రక్షణ అని అభివర్ణించారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు మాట్లాడుతూ స్కూల్ బస్సులు ప్రభుత్వ నిబంధనలు పాటించిన తర్వాతేనిబంధనల రోడ్ల మీదకు రావాలని, ఈ విషయంలో పాఠశాలల యాజమాన్యాలకి స్పష్టమైన అవగాహన ఉండే విధంగా వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో డి టి ఓ చంద్రశేఖర్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు అబ్జర్వేషన్ సైకాలజిస్ట్ పిన్ని బోయిన శివన్నారాయణ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నర్గిజ కాజి తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రహిస్తే కఠిన చర్యలుతప్పవు..: ఎక్సైజ్ శాఖ ఎస్సైఖా లేషావలి హెచ్చరిక



దుర్గిప్రజాపాలన ప్రతి నిధి: వైన్స్ ను అధిక ధరల కు విక్రహిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని నర్సరావుపేట ఎక్సైజ్ శాఖ ఎస్సై ఖాలేషావలి హెచ్చరించారు. మంగళవారంపల్నాడు జిల్లా డి.యం.వి.శ్రీ నివాసు లు ఆదేశాలమేరకు దుర్గి మండలం లోని రెస్టారెంట్లను తనిఖీ చేశారుయాజమాన్యం నకు పలుసూచనలు, హెచ్చరికలు జారీ చే శారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అ మ్మాలని అన్నారు. బె ల్ట్ షాపు లకు విక్రయిం చకూడదన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మీపరిధిలో నే విక్రయించాలని సూచించారు. బెల్ట్ షాపులలోగాని,పబ్లిక్ ఏరియాల్లో గాని వైన్స్ అమ్మ కూడదన్నారు. తెలంగాణ మందు దొరికిన అట్టి వారిపై కేసులు పెట్టి కఠినంగా శిక్షిస్తామన్నారు.ఈక్రమంలోదుర్గిలోప్రభుత్వ అనుమతి పొందిన 07250 నెంబర్ గల విజిఆర్ రెస్టారెంట్ ను కూడా తనిఖీ చేసి విలే కరులతో పైవిధంగా మాట్లాడారు.ఎస్సై వెంట యం.వెంకటే శ్వర్లు, కె.యానాది రా వు కానిస్టేబుల్ లబ్బం దం ఉన్నారు

## బోడసకుర్రు గ్రామంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి ..



అమలాపురం డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి.:అమలాపురం నియోజవర్గంలోని అల్లవరం మండలంలో బోడసకుర్రు గ్రామంలో బుదవారం “”ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి “” అనే కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మధుర్ విచ్చేసారు. అనంతరం ఆ గ్రామంలో వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండలం అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు అమలాపురం మండలం అధ్యక్షులు మల్లుల పోలయ్య ,చింత శ్రీనివాస్,వేగిరాజు వెంకటరాజు,రాష్ట్ర మరియు జిల్లా నాయకులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,సర్పంచ్ లు ,మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శి లు, మాజీ వార్డు మెంబెర్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం కార్యక్రమానికి ప్రజల నుంచి అనుహ్యా స్పందన: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన నవోదయం కార్య క్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్య క్రమానికి తరలి వచ్చి ఉపాధి, ఉద్యోగ,వ్యాపారాలు పెట్టు కునేందుకు సుమారు 580 మంది దరఖాస్తులు పెట్టు కున్నారు. ఎక్కువ మంది మహిళలు నవోదయ కార్య క్రమానికి తరలి రావడం విశేషం. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి నిరుద్యోగ యువతీ యువకుల నుంచి ఉద్యోగ, ఉపాధి, బ్యాంకు రుణాల మంజూరు చేయాలని ఎక్కువ మంది మహిళలు “నవోదయం” కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. అధిక సంఖ్యలో నవోదయం కార్య క్రమానికి తరలి వచ్చిన ప్రజలకు అధికారులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వర రావు, డి.ఆర్.డి.ఏ పి.డి బాలు నాయక్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికార్లు, నవోదయం ప్రాజెక్టు అధికారి సంజీవ రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదా రాజారావు వర్ధంతి సంధర్భంగా ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 14.(ప్రజా పాలన ప్రతినిధి): దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేటలోని డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హాజరై గోదా రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నరసరావుపేట బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ను చదివించి పటిమగల ఉద్యమకారునిగా ,సమాజ సేవకునిగా చేసిన ఘనత రాజారావుకే దక్కుతుందన్నారు.అనంతరం బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు అమ్మా జిలాని మాట్లాడుతూ సమాజ సేవకునిగా ఉద్యమయోధునిగా డా.గోదా రమేష్ కుమార్ ను తయారుచేసి ప్రజలందరి మన్నలను పొందే విధంగా రమేష్ కుమార్ కు అండగా ఉన్న రాజారావు మరణం దురదృష్టకరమని ఆయన అన్నారు.సమతా సైనిక్ దళ్ నాయకులు వంజాముత్తయ్య,మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూచిపూడి చంద్రశేఖర్,మాలమహానాడు మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎలిజాల యేసుదానం,సతీష్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.త

## తుఫాన్ వలన నష్టంపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి :రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్..:తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి అని జానీ అన్నారు. దాచేపల్లి నగరపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఆరు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్నటువంటి తుఫాను వల్ల లక్షలాది ఎకరాల్లో పంటలు వరి, మిర్చి, పత్తి పూర్తిగా దెబ్బతిన్నాయని, అంతేకాకుండా మినపలు పొగాకు పంటలు, అరటి తోటలో ఈ వర్షాల వల్ల పూర్తిగా పంటలు దెబ్బతిని రైతు కోలుకోలేని నష్టం జరిగిందన్నారు. ఎకరాకు పదివేల నుండి లక్ష రూపాయల వరకు రైతుకు నష్టం జరిగిందని, సుమారు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల ఎకరాలు ఈ తుఫాను వల్ల పూర్తిగా పంట నష్టం జరిగిందన్నారు. ఈ తుఫాను వలన సుమారుగా రైతులు 2000 కోట్ల రూపాయల వరకు నష్టపోయి ఉన్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు జరిగినటువంటి నష్టపరిహారం కింద ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని తడిసిన వరి ధాన్యాన్ని పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు భరోసా కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆరు రోజుల నుంచి కురుస్తున్నటువంటి తుఫాను వల్ల నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి అలాగే వ్యవసాయ శాఖ మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుకు భరోసా కల్పించాలని వెంటనే రైతులను ఆదుకొని వారికి ఎకరాకి లక్ష రూపాయలు చొప్పున పంట నష్టం కింద చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైబిల్ క్విజ్ ఎగ్జామ్ విజేతలకు బహుమలుట్రన్స్ వరల్డ్ రేడియో



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.14.ఈ సంవత్సరము సెప్టెంబర్ లో నిర్వహించిన బైబిల్ క్విజ్ 20 22 విజేతలకు బహుమతులు అందజేయట కు బుధవారం స్థానిక రక్షణ సైన్య విలియం బూత్ కళాశాలలో డి ఎం సి కన్వీనర్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రక్షణ సైన్య డివిజనల్ కమాండర్ లెఫ్టనెట్%ఝశ్రీఅవశ్రీ% గార దామస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ టి డబ్ల్యూ ఆర్ ట్రాన్స్ వరల్డ్ రేడియో వారు ప్రతి సంవత్సరం నిర్వహించే బైబిల్ క్విజ్ ఎగ్జామ్ కి 200 మంది హాజరైనారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఆధ్యాత్మికముగా, జ్ఞానాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, జీవితాన్ని ఆనందమయంగా ఉండటానికి మంచిదని దైవ దీవెనలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టా, నన్ కోఆర్డినేటర్ టి. సుధాకర్, కరస్పాండెంట్ కర్ర డేవిడ్ పాల్, డాక్టర్ కాగిత వరప్రసాద్, మేజర్ ఏసురత్నం, కాగిత సుందరదాస్, సైమన్ పీటర్, సంఘ కాపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పై అక్రమ కట్టడాలు ఆగవా..?



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. పేదవారు జీవనం కోసం రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్న వారిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు వారి జూలుం ప్రదర్శిస్తూ పేదవారికి జీవితం లేకుండా చేస్తున్నారు.కానీ ఆర్థికంగా,రాజకీయంగా బలపడిన పెద్దలకు హైవే రూల్స్ వర్తించవ అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకు ల వీరాంజనేయులు ప్రశ్నించారు.బుధవారం నాడు రామవరం భూరుగుపూడి మధ్యలో ఉన్న పెట్రోల్ బంక్ ను ఆర్డీవో, ఎమ్మార్వో, ఇతర అధికారులు పర్యవేక్షించడానికి వచ్చిన వారిని కర్ణాకుల ప్రశ్నించారు. తక్షణమే హైవే నీ అనుకుని ఉన్న పెట్రోల్ బంకు పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమంగా హైవే రోడ్డుకు ఆనుకొని ఇలాంటి అక్రమాలు నిర్మాణాలు కట్టడం వల్ల ప్రయాణికులకు ప్రమాదలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటివి హైవే పై మీరు ఎలాగా పర్మిషన్లు ఇస్తారని ఆయన ప్రశ్నించారు.పర్మిషన్లు ఇచ్చిన హైవే అథారిటీ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల మా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## బుధవారం పలు ప్రజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



పి. గన్నవరం డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి.:బుధవారం పి.గన్నవరం నియోజవర్గంలో శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు నియోజకవర్గ స్థానిక మండలలో పలు కార్యక్రమాల లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం పి.గన్నవరం మండలం, పి గన్నవరం-ఒకటోవ నెంబర్ సచివాలయంలో 4వ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పి గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నిర్వహించిన హాస్పటల్ అభివృద్ధి కమిటీ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఎక్కువగాఉన్నందువలన వెంటనే సిబ్బందిని నియమించాలని జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడారు మరియు హాస్పిటల్ ప్రాంగణంలో మార్చరీ రూమ్ నిర్మాణం చేయుటకు స్థల పరిశీలన చేశారు. మరియు మూడవ కార్యక్రమంగా పి.గన్నవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అనంతరం సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వైయస్సార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంత గుడిపాడు గ్రామములో వెటర్నరీ పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటు: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధిపల్నాడు అర్బన్ డవలప్మెంట్ అథారిటీకి, సంతగుడుపాడు గ్రామంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట రూరల్ మండలంలోని యలమంద -2 సచివాలయం పరిధిలోని చీకటి కాలనీలో పర్యటించారు. ఇంటి ఇంటికి వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో హౌసింగ్ వేగవంతం చేసేందుకు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి క్యాబినెట్ ఆమోదం తెలిపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఎం కి కృతజ్ఞతలు తెలిపారు. సంతగుడుపాడు గ్రామంలో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో ఎంతోమందికి ఉపాధితో పాటు ఈ కోర్సుకు ఎక్కువ డిమాండ్ నేపథ్యంలో అడ్మిషన్ కూడా ఎక్కువగా జరుగుతాయి అన్నారు.పల్నాడు ప్రాంతంలో ముఖ్యమైన రెండిటికీ ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రివర్గనికి కృతజ్ఞతలు తెలిపారు. చీకటి కాలనీలో మంచినీటి సమస్యను నెలాఖరులోపు పరిష్కరిస్తామన్నారు. గతంలో బి ఫారాలు ఇచ్చిన 160 మందికి ప్రస్తుతం జగనన్న భూ రక్షణ చట్టం ద్వారా అందరికీ రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అనంతరం వికలాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన వేగేసన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 14.వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే గ్రాండ్ క్రిస్మస్ వివరాలు వెల్లడించే నిమిత్తం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని గ్రాండ్ క్రిస్మస్ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన ఫౌండేషన్ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ కామెంట్స్. పవిత్ర క్రిస్మస్ మాసం సందర్భంగా ఈ నెల 19వ తేదీన మా వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాల్వేషన్ ఆర్మీ గ్రౌండ్లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం.ప్రతి ఏటా క్రైస్తవ సోదరసోదరిమణులు అందరితో కలిసి ఇలా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం. ఈ కార్యక్రమంలో విజయవాడ కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ సువార్త ప్రసంగికులు పాల్ ఇమాన్యుల్ గారు ఆ దేవదేవుని గురుంచి ఉపన్యాసం ఇస్తున్నారు.ఈరోజు దైవ జనులతో కలిసి ఈ కార్యక్రమం గోడ పోస్టర్ ను విడుదల చేస్తున్నాం.రేపటి నుండి బాపట్ల మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ గోడ ప్రతులు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో బాపట్ల, మరియు పరిసర ప్రాంతాలు నుండి పెద్ద ఎత్తున ఆ క్రీస్తును నమ్ముకున్న దైవజనులు, విశ్వాసవకులు పాల్గొని ప్రత్యేక ప్రార్దనలలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నరేంద్ర వర్మ . నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.

## భూరక్ష పథకంపై అవగాహన సభలు



నరసాపురం, డిసెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : వై.యస్.ఆర్. జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా నరసాపురం మండలం చిట్టవరం, నవరసపురం గ్రామాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. నరసాపురం తహసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ ఈ కార్యక్రమంలో పాల్గొని భూమిహక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం 1971 ప్రకారం ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీతో భూమి రీసర్వే చేపట్టిందని కావున రైతులు, భూ యజమానులు తమ యొక్క భూముల వివరాలను వీఆర్వోలు, సర్వేయర్లకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. రైతులు, భూ యజమానులు తమ హక్కుభక్తంలో ఉన్న భూములు వద్ద నిర్ణీత తేదీలలో తమ భూములకు సంబంధించిన, దస్తావేజులు, పాస్ పుస్తకములతో హాజరయ్యి మా భూములను రిసర్వే చేయించుకొని ఖచ్చితమైన భూహక్కు పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలను పొందాలని తద్వారా తమ యొక్క భూసమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటా కరెంటు పొదుపు ఊరూరా వెలుగులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.డిసెంబర్ 14వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు జరిగే విద్యుత్ పొదుపు వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. బుధవారం జగ్గంపేట ఎలక్ట్రికల్ డి ఈ కే రత్నాలరావు ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు మొదటి రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పొదుపు పై ఫ్లకార్డులతో వివరిస్తూ విద్యుత్ కార్యాలయ సిబ్బంది, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో స్థానిక డివిజనల్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా మెయిన్ రోడ్ వరుకు చేరుకుని అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ డి ఈ రత్నాలరావు మాట్లాడుతూ విద్యుత్ పొదుపు పై పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ సుధీర్ కుమార్, ఏ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**పార్స్ కార్యాలయము నందు ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ సి డబ్ల్యూ సి మెంబర్ గూడూరు సీత మహాలక్ష్మి సమక్షంలో బల్ల వీర వెంకట రమణ విశాఖపట్నం 10 వ వార్డు అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నారు, వారికి గూడూరు సీతామాలక్ష్మి మరియు శ్రీ కె ప్రసాదరావు అభినందనలు తెలిపారు.**

## అధిక మాత్రలు మింగి ఇంటర్ విద్యార్థినికి తీవ్ర అస్వస్థత



నూజివీడు డిసెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో గల శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములోని సాంఘిక సంక్షేమ శాఖ ఇంటర్ బాలికల హాస్టల్ విద్యార్థిని ఉలాస మంజూష ఫిట్స్ తో బాధపడుతూ బుధవారం అధికమాత్రలు మింగడం వలన తీవ్ర అస్వస్థతకు గురైంది. ఈ మేరకు తోటి స్నేహితులైన బాలికలు గుర్తించి హాస్టల్ వార్డెన్ సంధ్యారాణి కి సమాచారం అందించారు. అస్వస్థతకు గురైన బాలికను ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాసరావు ఆఆధ్వర్యంలో నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు బాలికను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అధికారులు అందించిన సమాచారం తో తండ్రి భుజంగరావు తల్లి వాణి ఆసుపత్రికి చేరుకున్నారు. వీరిని ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాసరావు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అస్వస్థతకు గురైన బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు నిర్ధారిస్తున్నారు.నూజివీడు పట్టణ ఎస్ఐ శివ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## భవానీ దీక్షల విరమణ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు



ప్రజా పాలన, విజయవాడ ప్రతినిధి :ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రిపైన వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం నందు ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు 5 రోజుల పాటు భవానీ దీక్షల మాల విరమణ కార్యక్రమము జరగనున్న దృష్ట్యా పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్షామాల విరమణలను పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భవానీ భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవానీలు, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా, ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.దర్శనానికి వచ్చే వారికి తెల్లవారు ఝామున 3.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు భవానీలు మరియు భక్తులు దర్శనానికి వీలుగా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది. దర్శనానికి వచ్చే భవానీలు మరియు భక్తులు కెనాల్ రోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి క్యూ లైన్లు ప్రారంభమై ఘాట్ రోడ్డు మీదుగా క్యూలైన్లలో దర్శనానికి వెళ్ళాలని, దర్శనం అనంతరం కొండ దిగువ భాగాన మహామండపం వద్ద ఇరుముడి మరియు హోమగుండాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున భక్తులు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భవానీ దీక్షా విరమణను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది మరియు అధికారులకు బుధవారం కమాండ్ కంట్రోల్ నందు నిర్వహించిన బందోబస్తు సమావేశంలో భవానీ భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శాఖాపరంగా పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించి తగు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా బందోబస్తుకు విచ్చేసిన సిబ్బంది మరియు అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుదూర ప్రాంతాల నుండి దీక్షపూని భక్తితో వచ్చే భవానీల పట్ల మర్యాదగా నడుచుకుని వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, విధులు నిర్వహించి వారికి సహకరించాలని తెలియజేశారు. భవానీ దీక్షల సందర్భంగా వచ్చే భవానీలకు ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు కలుగకుండా, ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా, సమర్ధవంతంగా పోలీస్ అధికారు మరియు సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు.భవానీ దీక్షా విరమణ బందోబస్తు డ్యూటీలను రెండు షిఫ్టులలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, బయట నుండి వచ్చే అధికారులు మరియు సిబ్బంది వారికి అనువుగా వసతి ఏర్పాటు చేయడం జరిగిందని, ఐందోబస్తు విధులు నిర్వహించే సిబ్బందికి ఏవైన సమస్యలు ఉంటే వెంటనే పర్యవేక్షణాధికారులకు తెలియజేయాలన్నారు.ముఖ్యంగా అమ్మవారి ఆలయం వద్ద, కొండ దిగువన, క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, అర్జున వీధి ప్రదేశాలు, రైల్వేస్టేషన్, పండిట్ నెహ్రూ ఐస్లాండ్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు జేబు దొంగతనాలు, గొలుసు దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. విశాల్ గున్ని, రూరల్ డి.సి.పి. డి.మేరీ ప్రశాంతి , సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి ఏ.బి.టి.ఎస్.ఉదయరాణి , అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు, ట్రాఫిక్ డి.సి.పి శ్రీనివాస రావు, ఎస్.బి.ఏ.డి.సి.పి. సి.హెచ్. లక్ష్మీపతి , ట్రాఫిక్ ఏ.డి.సి.పి టి.సర్కార్ , వెస్ట్ ఏ.సి.పి. డా. హనుమంతరావు మరియు ఇతర ఏ.సి.సి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రవితేజ తన మొత్తం కెరీర్ లో ఇలా ఇదే ప్రథమం

మాస్ మహారాజా రవితేజ హీరోగా త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రూపొందిన ధమాకా సినిమా డిసెంబర్ చివరి వారంలో క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యింది. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమా పై రవితేజ గతంలో ఎప్పుడూ లేనంత నమ్మకంతో ఉన్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. రవితేజ కెరీర్ ఆరంభం నుండి కూడా ప్రమోషన్ విషయంలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడు. తన సినిమాల ప్రమోషన్ విషయాలను పెద్దగా పట్టించుకోని రవితేజ ఈసారి మాత్రం రెండు వారాల ముందు నుండే ధమాకా సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీ బిజీగా ఉన్నాడు. పూర్తిగా రెండు



వారాలను సినిమా ప్రమోషన్ కోసం కేటాయించాలని నిర్ణయించుకున్నాడట. కెరీర్ లో ఎప్పుడు కూడా ఒక సినిమా కోసం రవితేజ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నది లేదు. పైగా ఈ సారి ధమాకా సినిమా విడుదల సందర్భంగా ఫ్యాన్స్ తో ఫోటో సెషన్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ చూసినా కూడా ధమాకా చర్చ జరిగే విధంగా రవితేజ సాధ్యం అయినంత ఎక్కువ పబ్లిసిటీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. టీవీ కార్యక్రమాలు.. ప్రత్యేక షో లు మరియు ఇంటర్వ్యూలు ఇలా ప్రతి ఒక్కటి కూడా ధమాకా సినిమా స్థాయిని పెంచే విధంగా రవితేజ ప్లాన్ చేశాడట. ఈ సినిమా లో రవితేజ ద్విపాత్రాభినయం చేశాడట. సినిమా పై ఉన్న నమ్మకంతోనే ఆయన ప్రమోషన్స్ విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నాడు అంటున్నారు. ఇదే శ్రద్ధ తన అన్ని సినిమాలకు కూడా చూపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాల యొక్క మేకింగ్ కంటే కూడా ఎక్కువ ప్రాముఖ్యత ను సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్ మరియు ఇతర ప్రమోషనల్ విషయాలు చూపిస్తున్నాయి. అందుకే ధమాకా సినిమా సక్సెస్ అవుతుందనే అంతా ఆశిస్తున్నారు.

# ఉస్తాద్ తో బుట్టబొమ్మ రొమాన్స్ లేనట్లేనా?



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న చిత్రం టైటిల్ మారింది. భవదీయుడు భగత్ సింగ్ కాస్త ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ గా మారిన విషయం తెల్సిందే. టైటిల్ మార్చడంతో పాటు మొత్తం కథ కూడా మారిందనే వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా హీరోయిన్ కూడా మారిందట. భవదీయుడు భగత్ సింగ్ సినిమాను ప్రకటించిన సమయంలో దర్శకుడు హరీష్ శంకర్ పలు సందర్భాల్లో మాట్లాడుతూ పూజా హెగ్డే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించబోతున్నట్లుగా పేర్కొన్నాడు. తాను మరోసారి పూజా తో వర్క్ చేయబోతున్నట్లుగా చెప్పడం తో అంతా కూడా పవన్ మరియు పూజా రొమాన్స్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ మరియు హరీష్ శంకర్ కాంబో సినిమా యొక్క హీరోయిన్ పూజా హెగ్డే కాదని మైత్రి మూవీ మేకర్స్ నుండి వార్తలు వస్తున్నాయి. ఇటీవల పూజా కార్యక్రమాలు నిర్వహించిన సమయంలో పూజా హెగ్డే కనిపించలేదు.. సరే ఆమె బిజీగా ఉంది అనుకుందా.. చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా విడుదల చేసిన ప్రెస్ నోట్ లో కూడా హీరోయిన్ పేరు చేర్చలేదు. పూజా హెగ్డే పేరును కనీసం ట్విట్టర్ ఇతర సోషల్ మీడియా వేదికలపై మైత్రి మూవీ మేకర్స్ వారు కానీ హరీష్ శంకర్ కానీ జత చేయలేదు. ఆమెను ట్యాగ్ చేసి ఉంటే కచ్చితంగా ఈ సినిమాలో ఆమె నటిస్తుందనే అభిప్రాయం ఉండేది. కానీ పవన్ కళ్యాణ్ సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ లో ఆమె లేదు కనుక ఆమె ప్రస్తావన లేదు అంటూ మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది.

## పవన్ పక్కన మంచు లక్ష్మి.. థ్రిల్ అయ్యానంటుంది..!




పవన్ కళ్యాణ్ కేవలం హీరో మాత్రమే అయితే యాంటీ ఫ్యాన్స్ మాత్రమే టార్గెట్ చేసే వారు. కానీ పవన్ జనసేన పార్టీ స్థాపించి ఎలక్షన్స్ కి సన్నద్ధం అవుతున్న కారణంగా అతన్ని ఎవరు ఎక్కడ నుంచి టార్గెట్ చేస్తున్నారో అర్థం అవ్వడం లేదు. పార్టీల పరంగా సిద్ధాంతాలు.. ఆచరణలు వేరు. సినిమాల పరంగా కమిట్ మెంట్ లు వేరు. కానీ సోషల్ మీడియాలో అవి రెండు కలిపి పవన్ పై ట్రోల్స్ చేయడం కామన్ అయ్యింది. ఈ క్రమంలో లేటెస్ట్ గా పవన్ షేర్ చేసిన మార్షల్ ఆర్ట్స్ ఫోటోని ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు యాంటీ ఫ్యాన్స్. ఆ ఫోటోకి మంచు లక్ష్మి ఫోటో యాడ్ చేసి సినిమాలే రీమేక్ లు అనుకున్నాం ఇలా స్టిల్స్ కూడా కాపీ చేస్తున్నావా అని కామెంట్ పెడుతున్నారు. దీనిపై మంచు లక్ష్మి కూడా స్పందించింది. మంచో చెడో కానీ తన ఫోటో పవన్ కళ్యాణ్ గారి పక్కన చూసి థ్రిల్ అయ్యానని కామెంట్ పెట్టింది. అయితే తన ఫోటో పెట్టిన వారికి సపోర్ట్ గా కూడా మంచు లక్ష్మి కామెంట్ పెట్టలేదు. అయితే ఆ ట్రోల్స్ కి పవర్ స్టార్ ఫ్యాన్స్ ధీటుగా సమాధానం చెబుతున్నారు. పవన్ స్టిల్ మీద కూడా ఇలా కాపీ మరక అంటించడం మాత్రం ఫ్యాన్స్ ని ఆగ్రహానికి గురయ్యేలా చేస్తుంది. పవన్ జనసేన ఎన్నికల్లో గెలిచి వీరందరికి సమాధానం చెప్పాలని జనసైనికులు కోరుతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల విషయానికి వస్తే క్రిష్ డైరెక్షన్ లో వస్తున్న హరి హర వీరమల్లు పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ సినిమా కాకుండా హరీష్ శంకర్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సుజిత్ డైరెక్షన్ లో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. ఈ సినిమాలన్ని కూడా వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి 2023 సెకండ్ హాఫ్ నుంచి ఫుల్ టైం పాలిటిక్స్ లో బిజీ అవనున్నారు పవన్ కళ్యాణ్. పార్టీ ప్రచారానికి ప్రత్యేక రథం కూడా ఏర్పాటు చేసుకున్న పవన్ కళ్యాణ్ త్వరలోనే ఏపీ మొత్తం తిరగాలని షెడ్యూల్ ఫిక్స్ చేసుకున్నారు.

# కూతురి మొదటి ఫొటోతో స్టార్ కపుల్స్

తమిళ చిత్ర పరిశ్రమలో టాలెంటెడ్ యాక్టర్ గా మంచి గుర్తింపును అందుకున్న ఆర్య కేవలం కథానాయకుడిగా గానే కాకుండా కొన్ని మంచి సపోర్టింగ్ రోల్స్ తో కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు. తెలుగులో అతను మొదట అల్లు అర్జున్ వరుడు సినిమాలో విలన్ పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇక తర్వాత అనుష్క సైజ్ జీరో సినిమాలో కూడా ఒక స్పెషల్ పాత్రలో కనిపించాడు. అయితే ఆర్య యువ హీరోయిన్ సాయేషాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరిద్దరికీ వయసులో 17 ఏళ్లు వ్యత్యాసం ఉన్నప్పటికీ కూడా ఒకరినొకరు అర్థం చేసుకుని ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పట్లో సోషల్ మీడియాలో వీరి ప్రేమ గురించి అనేక రకాల కథనాలు కూడా వెలువడ్డాయి. అయితే ఏడాది క్రితం వీరు ఒక పాపకు కూడా జన్మనిచ్చారు.



ఇక ఆ పాప ఫోటోలు మాత్రం మొన్నటివరకు సోషల్ మీడియాలో విడుదల చేయలేదు. ఇక మొత్తానికి ఇటీవల మొదటి పుట్టినరోజు రోజు సందర్భంగా సాయే షా వారి పాప ను సోషల్ మీడియాలో ఫ్యాన్ ఫాలోవర్స్ కు పరిచయం చేశారు. పాప పేరు అరియానా అంటూ మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ అని క్యాప్షన్ కూడా ఇవ్వడం జరిగింది. సాయేషా ఎప్పుడూ కూడా తన భర్తతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇక మొదటిసారి ఆమె తన కూతురికి సంబంధించిన ఫోటో పోస్ట్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చింది. అరియానా కూడా చాలా క్యూట్ గా ఉంది అని ఈ చిన్న ఫ్యామిలీ చాలా అందంగా ఉంది అంటూ ఫ్యాన్ ఫాలోవర్స్ పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక ఆర్య అయితే ప్రస్తుతం తమిళంలోనే రెండు సినిమాలు చేస్తున్నాడు. ఇక సాయేషా పాపకు జన్మనిచ్చిన తర్వాత సినిమాలకు దూరమయింది. ప్రస్తుతం అయితే ఆమె తన ఫ్యామిలీ లైఫ్ తోనే ఎంజాయ్ చేస్తోంది. భవిష్యత్తులో సినిమాలు చేస్తుందా లేదా అనే విషయంలో మాత్రం ఇంతవరకు ఎలాంటి క్లారిటీ అయితే ఇవ్వలేదు.

# విజయ్ దేవరకొండను మరికొన్ని రోజుల సమయం అడిగిన సమంత!?

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాన దర్శకత్వంలో రూపొందుతున్న ఖుషి సినిమా ఇప్పటి వరకు షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకోవాల్సి ఉంది. కానీ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న సమంత అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటోంది. మయో సైటిస్ అనే దీర్ఘకాలిక వ్యాధితో సమంత బాధ పడుతున్న విషయం తెల్సిందే. సమంత కొరియా కు ట్రీట్మెంట్ కోసం వెళ్లిందనే వార్తలు వచ్చాయి. అక్కడ నుండి వచ్చిన తర్వాత షూటింగ్స్ లో జాయిన్ అవ్వబోతుందని అంతా భావిస్తున్నారు. కానీ విశ్వసనీయంగా అందుతున్న




సమాచారం ప్రకారం సమంత ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉందట. వైద్యుల పర్యవేక్షణలో ట్రీట్మెంట్ తీసుకుంటూ విశ్రాంతి తీసుకుంటుందట. గత నెలలో డిసెంబర్ రెండవ లేదా మూడవ వారం లో ఖుషి సినిమా షూటింగ్ కు హాజరు అవుతాను అంటూ చిత్ర యూనిట్ సభ్యులకు సమంత చెప్పిందట. కానీ ఇప్పటికి కూడా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మరి కొన్నాళ్ల పాటు విశ్రాంతి తీసుకోవాలని సమంతకు వైద్యులు సూచించారట. వైద్యుల సలహా మేరకు మరో నెల రోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఖుషి చిత్ర నిర్మాతలకు ఇతర యూనిట్ సభ్యులకు సమాచారం ఇచ్చిందట. ముందుగా చెప్పినట్లు తాను ఈ నెలలో షూటింగ్ కు హాజరు కాలేక పోతున్నాను. వచ్చే నెలలో షూటింగ్ కు హాజరు అవుతాను అన్నట్లుగా విజయ్ దేవరకొండ ఖుషి చిత్ర యూనిట్ సభ్యులకు తెలియజేసిందట. ఖుషి చిత్ర యూనిట్ సభ్యుల వద్ద సమయం అడిగిన సమంత ఇతర సినిమాల్లో కూడా నటించడం లేదట. ఏ ఒక్క సినిమా వర్క్ లో కూడా ఆమె భాగం అవ్వడం లేదు. ఆ మధ్య యశోద సినిమా ప్రమోషన్ కోసం రెండు రోజుల సమయం కేటాయించిన సమంత ఆ తర్వాత మళ్లీ మీడియా ముందుకు రాలేదు.. కెమెరా ముందుకు కూడా వెళ్లలేదు.

# కాంతార గురించి కమల్ రియాక్షన్ ఇదే..!

ఒకప్పుడు అద్భుతమైన సినిమాలు చేసిన కన్నడ పరిశ్రమ కొన్నాళ్ల పాటు కేవలం రీమేక్ సినిమాలకే అంకితమైంది. కన్నడ ఒరిజినల్ స్టోరీస్ ఒకప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కన్నడలో వచ్చిన శరపంజర నాగరహావు గజ్జె పూజ లాంటి సినిమాలు అక్కడ ప్రేక్షకులను మెప్పించడమే కాదు ఇండియన్ సినీ మేకర్స్ ని ఆశ్చర్యపరిచాయి. అందుకే ఆ సినిమాలు వేరే భాషల్లో రీమేక్ అయ్యాయి. 70 80 ల్లో కన్నడ పరిశ్రమ నుంచి చాలా గొప్ప సినిమాలు వచ్చాయి. అయితే కొన్నాళ్లు పరిశ్రమ రీమేక్ సినిమాలే చేయగా మళ్లీ ఇప్పుడు కన్నడ పరిశ్రమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. కె.జి.ఎఫ్ 1 2 సినిమాలతో కన్నడ పరిశ్రమ సత్తా చాటగా లేటెస్ట్ గా వచ్చిన కాంతర మూవీ సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. కాంతార సినిమా గురించి సెలబ్రిటీస్ ఇప్పటికే ఆ సినిమా పై ప్రశంసలు అందించారు. ఈ లిస్ట్ లో లోకనాయకుడు కమల్ హాసన్ కూడా చేరారు. కమల్ హాసన్ కన్నడ పరిశ్రమ నుంచి ఇలాంటి కొత్త సినిమాలు రావడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంతార ఉద్దేశించి కమల్ కన్నడ పరిశ్రమకు మళ్లీ పాత రోజులు వచ్చాయని ఒకప్పుడు ఆ పరిశ్రమ నుంచి వంశవృక్ష కాడు వంటి సినిమాలు వచ్చాయి.. మళ్లీ ఆ తరహా సినిమాలు రావడం సంతోషమని అన్నారు. కమల్ కామెంట్స్ కి కాంతర హీరో డైరెక్టర్ రిషబ్ శెట్టి ఖుషి అయ్యాడు. కమల్ హాసన్ కి తన కృతజ్ఞతలం తెలిపాడు రిషబ్ శెట్టి. కమల్ చెప్పిన సినిమాలే కాదు ఒకప్పుడు కన్నడ



పరిశ్రమ లో అద్భుతమైన సినిమాలు వచ్చాయి. శరపంజర సినిమా తెలుగులో కృష్ణవేణిగా రీమేక్ చేశారు. నాగరహావు ని కోడెనాగుగా రీమేక్ చేశారు. కన్నడ పరిశ్రమ మళ్లీ కొత్త కథలతో వెండితెర మీద అద్భుతాలు సృష్టిస్తుంది. యువ దర్శకులు కొత్త ఆలోచనలతో పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్నారు. కన్నడ పరిశ్రమ నుంచి పాన్ ఇండియా సినిమాలు వచ్చే రేంజ్ కి పరిశ్రమని తీసుకెళ్తున్నారు. అంతకుముందు వచ్చిన కె.జి.ఎఫ్ రెండు పార్ట్ లతో పాటుగా కాంతార సినిమాకు ఈ సక్సెస్ లో స్థానం ఉందని చెప్పొచ్చు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com